RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 346 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com
మంగళవారం
09, మే 2023
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## నేడు తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

**ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్న మంత్రి సబిత**



హైదరాబాద్,మే8,(ప్రజా మంటలు): తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల విడుదలకు ఇంటర్ బోర్డు అధికారులు సిద్ధమయ్యారు. మంళవారం ఉదయం 11 గంటలకు ఇంటర్ ఫలితాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విడుదల చేయనున్నట్లు బోర్డు అధికారులు ప్రకటించారు. ఇంటర్ ఫలితాల విడుదల కార్యక్రమం నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఇటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలను ఒకేసారి విడుదల చేయనున్నారు. మార్చి 15 నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు నిర్వహించిన ఇంటర్ రెగ్యులర్, ఒకేషనల్ పరీక్షలకు దాదాపు 9.50 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ఫలితాలను నమస్తే తెలంగాణ వెబ్‌సైట్ నిబిని।లిబ.ఇనీప లో చెక్‌చేసుకోవచ్చు.





## మత మౌఢ్యంపై పోరాడాల్సిందే

**హరేకృష్ణ దీనిని ముందుకు తీసుకెళ్లాలి**

**హరేకృష్ణ హెరిటేజ్ టవర్‌కు శంకుస్థాపన**

**మతమౌఢ్యం పెచ్చరిల్లడంపై కెసిఆర్ ఆందోళన**

హైదరాబాద్,మే8,(ప్రజా మంటలు) : మతం మన జీవి తంలో విడదీయరానిదే అయినా..మత మౌఢ్యం ప్రమాద కరమని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మత మౌఢ్యం మనుషులను పిచ్చివాళ్లను చేస్తుందని వెల్లడించారు. మతం, దేవుడు హింసకు వ్యతిరేకమని, మధ్యలో వచ్చినవాళ్లే మత మౌఢ్యాన్ని ప్రేరేపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. హరేకృష్ణ ఫౌండేషన్ ద్వారా ఇలాంటి మత వైషమ్యాలను రూపుమాపాలన్నారు. హైదరాబాద్ కోకాపేటలో రాష్ట్ర ప్రభుత్వ సహకారం, శ్రీకృష్ణ గో సేవామండలి విరాళంతో నిర్మిస్తున్న హరేకృష్ణ హెరిటేజ్ టవర్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారు.

మిగతా... 2లో

# తెలంగాణ కెసిఆర్ జాగీరా..!

- ఆత్మబలిదానాలు వృధా కానీయొద్దు
- వచ్చే ఎన్నికల్లో అప్రమత్తంగా ఉంటే మోసపోతారు
- ఇందిరను జ్ఞాపకం పెట్టుకున్న మిమ్ములను కాపాడుకుంటా
- అధికారం రాగానే ఇచ్చిన హామీలను నెరవేరుస్తా
- హామీలు నెరవేరకుంటే ప్రభుత్వాన్ని లాగేసుకోండి
- ఇంటికో ఉద్యోగం అన్నారు..ఇచ్చారా?
- నిరుద్యోగ సంఘర్షణ సభలో ప్రియాంక గాంధీ



హైదరాబాద్,మే8,(ప్రజా మంటలు): సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్నితన జాగీరు అనుకుంటున్నారని కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ప్రియాంక గాంధీ మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడితే అందరూ మంచి జరుగుతుందని అనుకున్నారని.. కానీ కేసీఆర్ ఇక్కడ నియంత పాలన చేస్తున్నారని విమర్శించారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. ఎవరికైనా ఇంటికి ఒక ఉద్యోగం వచ్చిందా అని నిఉద్యోగ సదస్సులో ఆమె ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీ చేస్తామని ఇప్పటి వరకు చేయలేదన్నారు. నిరుద్యోగు లకు భృతి ఇస్తామని చెప్పి.. మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నియామకాలు కల్వకుంట్ల కుటుంబానికే పరిమితం అయ్యా యని ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో డెవలప్ మెంట్ లేదు..వివిధ వర్గాల ప్రజలకు సాయం లేదు..ఉద్యోగాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 40 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని వారంతా ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. తెలంగాణలో ప్రభుత్వ పాఠశాల లను తగ్గించారని... విద్యా బడ్జెట్ ను తగ్గిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ వ్యక్తిపై వేల రూపాయల అప్పుందన్నారు. తెలంగాణను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రియాంక గాంధీ అన్నారు. త్వరలో తెలంగాణలో ఎన్నికలు జరగనున్నాయని చెప్పారు. ప్రభుత్వాన్ని ఎన్నుకునే సమయంలో ప్రజలు జాగరూకతతో ఉండాలని... ఆ చైతన్యంతోనే కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకో వాలని సూచించారు. తనను ఇందిరమ్మ అంటే బాధ్యత ఇంకా పెరుగుతుం దన్నారు. 40 ఏళ్ల క్రితం చనిపోయిన ఇందిరమ్మను గుర్తు పెట్టుకున్న తెలంగాణ ప్రజలకు తప్పుడు హామీలు ఇవ్వలేనన్నారు. నిజాయితీగా మాట్లాడుతున్నానని....పూర్తి బాధ్యతతో సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని..అదే బాధ్యతతో యూత్ డిక్లరేషన్‌ను ప్రకటిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక హామీలు నెరవేర్చలేకపోతే అధికారం వెనక్కు తీసుకోండని చెప్పారు. 'తెలంగాణ మీకు నేల కాదు.. తల్లి వంటిది' అని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ అన్నారు. సరూర్‌నగర్‌లో కాంగ్రెస్ నిర్వహించిన' యువ సంఘర్షణ సభ'కు ముఖ్య అతిథిగా ప్రియాంక గాంధీ హాజరయ్యారు.

మిగతా... 2లో

## కర్నాటకలో ముగిసిన ఎన్నికల ప్రచారం

- 10 ఎన్నికలు..13న కౌంటింగ్‌కు ఏర్పాట్లు
- 224 స్థానాలకు 2613 అభ్యర్థుల పోటీ



బెంగళూరు,మే8,(ప్రజా మంటలు) : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసింది. సోమవారం సాయంత్రం 5గంటలకు ప్రచారపర్వం ముగిసింది. 10న ఎన్నికలు ఒకే దఫాలో జరుగనున్నాయి. 13న ఓట్ల లెక్కింపు జరుగనుంది. కర్ణాటక అసెంబ్లీలోని 224 స్థానాలకు ఈ నెల పదిన ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 2613 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఎన్నికల సంఘం దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లూ చేసింది. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ఎన్నికలు జరగనున్నాయి. మరోవైపు వివిధ పార్టీలకు చెందిన నేతలు చివరి క్షణం వరకూ ప్రచారం సాగించారు. అధికార బీజేపీ తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్య క్షుడు జేపీ నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, అస్సాం సీఎం బిశ్వశర్మ, కర్ణాటక మాజీ సీఎం యెడ్యూరప్ప, సీఎం బొమ్మైతో పాటు ఇతర కేంద్ర మంత్రులు, బీజేపీ సీనియర్ నేతలు ఉధృతంగా ప్రచారం నిర్వహించారు. పీఎం మోదీ ప్రచార బాధ్య తను భుజాన వేసుకుని 25

మిగతా... 2లో

# హైటెక్ వైకుంఠధామం

**సకల సౌకర్యాలతో మోడ్రన్ వైకుంఠధామం**

**బేగంపేట ధనియాల గుట్టలో రూ.8.54 కోట్లతో నిర్మాణం**

**నేడు ప్రారంభించనున్నపురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్**

హైదరాబాద్, మే 8 (ప్రజా మంటలు) : నగరంలో మరో అత్యాధునిక వైకుంఠధామం అందుబాటులోకి రానున్నది. బేగంపేట ధనియాల గుట్టలోని శ్యామ్‌లాల్ బిల్డింగ్ వద్ద 4 ఎకరాల్లో రూ. 8.54 కోట్లతో ఈ 'మహాపరినిర్వాణ'ను నిర్మించారు. అంతిమ సంస్కారాలకు అవసరమయ్యే వసతుల కల్పనతో పాటు పార్కింగ్, వైఫై, రెండు అంతిమ యాత్ర వాహనాలు వంటి అన్ని సౌకర్యాలు కల్పించారు. మంగళవారం మంత్రి కేటీఆర్ ఈ మోడ్రన్ వైకుంఠధామాన్ని ప్రారంభించనున్నారు.

నిన్నటివరకు అక్కడ ఉన్న శ్మశాన వాటిక సమస్యలకు కేంద్రంగా ఉండేది. ముఖ్యంగా అంత్యక్రియలు చేసే వారు, అందులో పాల్గొనేందుకు వచ్చే వారికి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడేవారు. కానీ ఇప్పుడు ముఖచిత్రం మారింది. హైదరాబాద్ నగరంలో రహదారులు, ఫ్లైఓవర్లు, పార్కులు ఇలాంటి సదుపాయాలే కాదు.. అత్యంత కీలకమైన చివరి మజిలీ ప్రాంగణాలను కూడా తెలంగాణ ప్రభుత్వం అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నది. మృతుడి బంధువులకు సకల సౌకర్యాలు ఉండటంతో



పాటు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లతో మోడ్రన్ వైకుంఠధామాలను నిర్మిస్తున్నది. ఇందులో భాగంగా బేగంపేటలోని ధనియాల గుట్టలో రూ.8.54 కోట్లతో నిర్మించిన 'మహా పరినిర్వాన (వైకుంఠధామం)' విశ్వనగర మౌలిక వసతుల స్థాయికి అద్దం పడుతుంది. ఈ వైకుంఠదామాన్ని మంగళవారం పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. బేగంపేట ధనియాల గుట్ట పరిధిలోని శ్యామ్‌లాల్ బిల్డింగ్ వద్ద నాలుగెకరాల స్థలంలో మోడ్రన్ వైకుంఠధామంను సకల సౌకర్యాలతో నిర్మించారు.

## 2024లో తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం

- మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ
- అమరుల కుటుంబాలకు 25వేల పెన్షన్
- జూన్ 2తో మొదలై సెప్టెంబర్ 17కల్లా జాబ్ క్యాలెండర్ పూర్తి
- విద్య, ఉపాధి అవకాశాల కోసం యూత్ కమిషన్‌ను ఏర్పాటు
- రూ. 10 లక్షల వరకు వడ్డీ లేని రుణ సదుపాయ కల్పన
- నిరుద్యోగ డిక్లరేషన్ ప్రకటించిన రేవంత్

హైదరాబాద్,మే8, (ప్రజా మంటలు) : హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నిరుద్యోగ సంఘర్షణ సభలో తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి యూత్ డిక్లరేషన్ ప్రకటించారు. ఈ సభకు జాతీయ నేత ప్రియాంక గాంధీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. తెలంగాణలో యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూనే.. తెలంగాణ ఏర్పాటు ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తెలంగాణ ఆకాంక్షలను నెరవేరుతాయని సోనియా భావించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని.. వచ్చిన వెంటనే యువత కోసం అమలు చేయబోయే పథకాలను డిక్లరేషన్ రూపంలో ప్రకటించారు. మంగళవారం సోమవారం సాయంత్రం జరిగిన ఈ సభకు భారీ ఎత్తున యువత తరలివచ్చారు.



కాంగ్రెస్ పార్టీ 2024 ఏడాదిలో తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. మొదటి ఏడాదిలోనే ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ బ్యాక్ లాగ్ పోస్టులను కూడా భర్తీ చేసేలా కాంగ్రెస్ పార్టీ బాధ్యత తీసుకుంటుందని చెప్పారు. ప్రియాంక గాంధీని నయా ఇందిరమ్మ అంటూ

మిగతా... 2లో

## ప్రజానాడి




## మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖలు రాసిన ఇద్దరు నకిలీ మావోయిస్టుల అరెస్ట్..

**జిల్లా ఎస్పీ భాస్కర్...**

జగిత్యాల మే 08 (ప్రజా మంటలు): బీర్ పూర్ మండలం నర్సింహులపల్లెకు చెందిన బోగ లక్ష్మిరాజం, సిరిసిల్లకు చెందిన పోలు ప్రకాశ్ అనే ఇద్దరు వ్యక్తులు,బీర్‌పూర్ మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, సర్పంచులకు మావోయిస్టుల పేర లేఖలు రాశారని, ఈ లేఖలు బయటపడ్డ 24 గంటలలో వారిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ ఎగ్గిడి భాస్కర్ తెలిపారు. సిరిసిల్ల లో ఫ్లెక్సీలు తయారు చేసే పోలు ప్రకాశ్ తో లెటర్ ప్యాడ్ లు తయారు చేయించి, వ్యక్తిగత విభేదాలతో స్థానిక నాయకులపై మావోయిస్టు ల పేర లక్ష్మీరాజం ఈ లేఖలు రాసినట్లు ఆయన తెలిపారు. కేసును త్వరితంగా



పరిష్కరించిన పోలీసు అధికారులను ఎస్పీ అభినందించారు.



## హైదరాబాద్‌కు చేరుకున్న ప్రియాంక

**ఘనంగా స్వాగతించిన కాంగ్రెస్ నేతలు**

హైదరాబాద్,మే8,(ప్రజా మంటలు) : కాంగ్రెస్ సీనియర్ నేత,పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ హైదరాబాద్‌కు చేరుకున్నారు. బేగంపేట ఎయిర్ పోర్టులో ఆమెను కాంగ్రెస్ నేతలు

మిగతా... 2లో



## అందుబాటులోకి ఆర్టీసీ టి-24 టిక్కెట్

- సీనియర్ సిటిజన్స్‌తో పాటు మహిళలకు తగ్గింపు
- రూ.80కే రోజంతా ప్రయాణించే ఛాన్స్

హైదరాబాద్,మే8,(ప్రజా మంటలు) : మహిళలకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ శుభవార్త చెప్పింది. వేసవి నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రయాణించే మహిళలపై ఆర్థికభారం తగ్గించేందుకు వారికి టీ-24 టికెట్‌ను రూ.80కే అందించాలని నిర్ణయించింది. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో 24 గంటల పాటు ప్రయాణించే ఆ టికెట్ ధరను సాధారణ ప్రయాణికులకు రూ.90గా, సీనియర్ సిటిజన్లకు రూ.80గా ఇటీవల టీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం తగ్గించింది. తాజాగా మహిళా ప్రయాణికులకూ

మిగతా... 2లో

# కర్నాటకలో ముగిసిన ఎన్నికల ప్రచారం

**మొదటిపేజీ తరువాయి..**
అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించారు. భారీ బహిరంగసభలు, మెగా రోడ్ షోలు నిర్వహించారు. బీజేపీ తరపున కన్నడ సినిమా హీరో కిచ్చా సుదీప్ ప్రచారం చేశారు.

మరోవైపు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆయన సోదరి ప్రియాంక వాద్రా, కర్ణాటక పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్, మాజీ సీఎం సిద్ధరామయ్య తదితరులు ప్రచారం చేశారు. జేడీఎస్ తరపున పార్టీ అధినేత హెచ్‌డీ దేవెగౌడతో పాటు మాజీ సీఎం కుమార స్వామి ప్రచారం చేశారు.

కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో మిగతా అంశాలు ఎలా ఉన్నా భజరంగదళ్ అంశాన్ని ప్రస్తావించడం దుమారం రేపింది. బీజేపీ మిగతా అంశాలన్నింటినీ వదిలిపెట్టి భజరంగ్‌దళ్ అంశాన్ని ఎన్నికల అస్త్రంగా మార్చింది. వాడవాడలా హనుమాన్ చాలీసా కార్యక్రమాలు చేపట్టింది. భజరంగదళ్ అంశం దేశవ్యాప్తంగా ప్రకంపనలు రేపడంతో ప్రచార సరళి పూర్తిగా మారిపోయింది. అటు కాంగ్రెస్ కూడా వ్యూహాత్మకంగా వ్యవహరించింది. తాము భజరంగ్‌దళ్‌ను నిషేధిస్తామని చెప్పలేదని వివరణ ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా హనుమంతుడి ఆలయాలు కట్టిస్తామని, హనుమంతుడి జీవన విలువలు ప్రచారం చేసేందుకు చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అటు బీజేపీ ముస్లిం రిజర్వేషన్ల రద్దు అంశాన్ని ప్రచారాస్త్రం గా చేసుకుంది. ముస్లిం రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని, అదే రిజర్వేషన్లను లింగాయత్‌లకు, ఒక్కలింగలకు పంచుతున్నట్లు ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు పునరుద్ధిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. కర్ణాటకలో ఇటీవల సాగిన మూడున్నరేళ్ల బీజేపీ పాలన అవినీతిమయమైందని కాంగ్రెస్ అగ్రనేతలు ప్రచారం చేశారు. మరోవైపు జేడీఎస్ తమకు పట్టున్న ప్రాంతాల్లో సైలెంట్‌గా ప్రచారం చేసుకుంటూ వెళ్లింది. తాము అధికారంలోకి వస్తే రైతులకు మేలు చేసేలా చర్యలు తీసుకుంటామని జేడీఎస్ నేతలు హామీ ఇచ్చారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీతో పాటు కాంగ్రెస్ మాటలు కూడా నమ్మశక్యం కానివని ఒవైసీ ముస్లిం ఓటర్లకు చెప్పారు. 1985 నుంచి ఏ పార్టీకీ వరుసగా రెండోసారి అధికారం కట్టబెట్టే సంప్రదాయం కన్నడనాట లేకపోవడంతో అన్ని పార్టీల నేతల్లోనూ గుబులు నెలకొంది. ఈ నెల పదిన ఎన్నికలు, ఈ నెల 13న ఫలితాలు వెలువడనున్నాయి.

# 2024లో తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం

**మొదటిపేజీ తరువాయి..**
రేవంత్ రెడ్డి పోల్చారు. ఆనాడు ఇందిరమ్మ మెదక్ నుంచి ఎంపీ అయ్యారని, అప్పుడే బీహెచ్‌ఈఎల్, ఐడీపీఎల్ లాంటివి ఆమె ఆధ్వర్యంలోనే వచ్చాయని గుర్తు చేశారు. వేల కోట్ల ఆదాయం వాటి ద్వారా వస్తోందని అన్నారు. 1980 లో ఇందిరమ్మ ఇచ్చిన దయతో ఇప్పుడు తెలంగాణ ధనిక రాష్ట్రం అయిందని అన్నారు. ఆ ఇందిరమ్మ మనుమరాలు ప్రియాంక తెలంగాణకు అండగా నిలబడతానని మాట ఇచ్చారని రేవంత్ రెడ్డి అన్నారు. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలు కేవలం విశ్వవిద్యాలయాలు మాత్రమే కాదని, అవి ఆత్మగౌరవ ప్రతీకలు అని అన్నారు. తెలంగాణ పౌరుషానికి అవి వేదికలు, సామాజిక చైతన్యానికి వేదికలు అని అన్నారు. మన రాష్ట్రం - మన కొలువులు అనే నినాదంతో విద్యార్థులు లాఠీలు, తూటాలకు ఎదురొడ్డి, ఆత్మబలిదానాలకు భయపడలేదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి 5.35 లక్షల ఉద్యోగాలు కేటాయించారని, అందులో లక్షకు పైగా ఖాళీలు ఉన్నాయని కేసీఆర్ అసెంబ్లీలో చెప్పారని గుర్తు చేశారు. కానీ, పేడివిజన్ కమిటీ ఛైర్మన్ గా ఐఏఎస్ అధికారి బిశ్వాల్ నివేదిక ప్రకారం.. 1.9 లక్షల ఖాళీలు ఉన్నట్లు తేల్చారని అన్నారు. అయినా ఇప్పటి వరకూ ఖాళీలు భర్తీ చేయాలేదని విమర్శించారు.

ఆత్మహత్యలు చేసుకుంటున్న యువతకు అండగా నిలబడడానికి ప్రియాంక గాంధీ మనకు అండగా నిలబడడానికి హైదరాబాద్‌కు మొదటిసారి వచ్చారని అన్నారు. వారి నాయకత్వంలో సోనియా అండ దండలు, మల్లిఖార్జున్ ఖర్గే ఆదేశాలతో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నిరుద్యోగులను ఆదుకునేందుకు హైదరాబాద్ యూత్ డిక్లరేన్ ను ఇక్కడ ప్రవేశ పెడుతున్నామని అన్నారు. అమరవీరులు, ఉద్యమకారుల త్యాగాలకు గుర్తింపు, నిరుద్యోగులకు ఉద్యోగ భరోసా లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ ప్రకటించారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో ప్రాణాలర్పించిన యువతీ, యువకులను ఉద్యమ అమరవీరులుగా గుర్తించి, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామన్నారు. తల్లి లేదా తండ్రి లేదా భార్యకు ప్రతినెల రూ. 25,000 అమరవీరుల గౌరవ పెన్షన్ అందజేస్తామన్నారు. ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన కేసులను ఎత్తివేత.. జూన్ 2న వారికి తెలంగాణ ఉద్యమకారులుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు అందజేస్తామని అన్నారు. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి హామీ ఇచ్చారు. మొదటి ఏడాదిలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ చేస్తామని అన్నారు. ప్రతీ ఏడాది జూన్ 2 నాటికి అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి, సెప్టెంబర్ 17 లోపు నియామకాల పూర్తి చేస్తామని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతీ నెలా రూ. 4,000 నిరుద్యోగ భృతి చెల్లిస్తామని అన్నారు. ప్రత్యేక చట్టంతో టీఎస్ పీఎస్సీని ప్రక్షాళన చేసి యూపీఎస్సీ తరహాలో పునరుద్ధరణ చేస్తామని అన్నారు. కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు సెంట్రలైజ్డ్ ఆన్‌లైన్ రిజిస్ట్రేన్ పోర్టల్ను ఏర్పాటు చేసి, 7 జోన్లలో ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్లను, ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను నెలకొల్పుతామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రభుత్వ రాయితీలు పొందిన ప్రైవేట్ కంపెనీల్లో తెలంగాణ యువతకు 75శాతం రిజర్వేషన్ కల్పన చేయిస్తామని అన్నారు.

విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు యూత్ కమిషన్‌ను ఏర్పాటు చేసి, రూ. 10 లక్షల వరకు వడ్డీ లేని రుణ సదుపాయ కల్పనకు శ్రీకారం చుడుతామని అన్నారు. ప్రత్యేక గల్ఫ్ విభాగం ఏర్పాటుతో గల్ఫ్ ఏజెంట్ల నియంత్రణ, గల్ఫ్ దేశాల్లో మెరుగైన ఉపాధి కల్పనతో పాటు, గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల విద్యార్థులం దరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు, పాత బకాయిలు పూర్తిగా చెల్లింపు చేస్తామని అన్నారు.

పాలమూరు, తెలంగాణ, మహాత్మా గాంధీ, శాతవాహన యూనివర్సిటీలను ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీలుగా మార్చడంతో పాటు, ఆదిలాబాద్, ఖమ్మం, మెదక్ లో నూతన ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీల ఏర్పాటుచేస్తామని అన్నారు.

బాసరలోని రాజీవ్ గాంధీ ట్రిపుల్ ఐటి తరహాలో 4 నూతన ఐఐటిలను ఏర్పాటు చేసి, గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. అమెరికాలో తరహాలో అన్ని వసతులతో కూడిన ప్రపంచస్థాయి క్రీడా విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసి, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని అన్నారు. పోలీసు, ఆర్టీసీ ఉద్యోగుల పిల్లల కోసం వరంగల్, హైదరాబాద్లలో 2 విద్యాలయాలను ఏర్పాటు చేసి, 6వ తరగతి నుండి పట్టభద్రులయ్యేవరకు నాణ్యమైన విద్యను అందిస్తామని అన్నారు. 18 సంలు పైబడి, చదువుకొనే ప్రతీ యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ల అందజేస్తామని అననారు.

# తెలంగాణ కెసిఆర్ జాగీరా..!

మొదటిపేజీ తరువాయి..
' జైబోలో తెలంగాణ అని తన ప్రసంగాన్ని ప్రారంభించారు. 'తెలంగాణ మీకు తల్లి వంటిది. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది. తెలంగాణ కోసం ఎందరో ఆత్మ బలిదానాలు చేశారు. మా కుటుంబం కూడా ఎన్నో త్యాగాలు చేసింది. ఆ బాధ ఏంటో మాకు తెలుసు. తెలంగాణ ఇవ్వాలనే నిర్ణయం అంత ఈజీగా చేసింది కాదు. తెలంగాణలో అధికారంలోకి రావాలని ప్రత్యేక రాష్ట్రం ఇవ్వలేదు. ప్రజల ఆకాంక్షల మేరకే సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు. సోనియా తెలంగాణ ఇచ్చి 9 ఏళ్లయినా ప్రజల ఆకాంక్షలు నెరవేరక పోవడం బాధగా ఉందన్నారు. ఆత్మబలిదానాలు వృధా కావద్దని సోనియా తెలంగాణ ఇచ్చారు. తెలంగాణ కోసం అన్ని వర్గాలవారు పోరాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వంగా వ్యవహరిస్తోంది. బీఆర్ఎస్ నేతలు తెలంగాణ తమ జాగీరులా భావిస్తున్నారు' అని ప్రియాంక గాంధీ దుయ్యబట్టారు. తెలంగాణలో ప్రతి వ్యక్తిపై వేల కోట్ల రూపాయల అప్పు ఉందని, రాష్ట్ర డబ్బు, సంపద అంతా ఎక్కడికి పోయిందని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. తెలంగాణలో కొన్ని నెలల్లో ఎన్నికలు జరగబోతున్నాయని, ప్రభుత్వాన్ని ఎన్నుకునేటప్పుడు అప్రమత్తతో ఉండాలని సూచించారు. లేదంటే ప్రజలే నష్టపోతారని చెప్పారు. గడిచిన రెండు వారాలుగా తాను కర్ణాటకలో ప్రచారంలో పాల్గొన్నానని అన్నారు. హైదరాబాద్ సరూర్ నగర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ యువ సంఘర్షణ సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ రాష్ట్రం వాళ్ల జాగీరు అనుకుంటున్నారు. జాగీర్దార్లు అనుకుంటున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఏ ప్రభుత్వం వచ్చినా మంచి జరుగుతుందని అందరూ నమ్మారు. ప్రతి ఇంట్లో ఒక ఉద్యోగం ఇస్తానని అప్పట్లో కేసీఆర్ చెప్పారు. ఇప్పుడు మీ ఇంట్లో ఎవరికైనా ఉద్యోగం వచ్చిందా? టీఎస్పీఎస్సీ పరీక్షా పేపర్లు లీక్ అయ్యాయి. వారిపై ఏమైనా చర్యలు తీసుకున్నారా? గత 9 ఏళ్లలో 12 రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ఒక్క ఖాళీని కూడా భర్తీ చేయలేదు. ఒక్క ప్రభుత్వ వర్సిటీలో కూడా ఉద్యోగ నియామకాలు జరగలేదు.అని ప్రియాంక అన్నారు.

' నన్ను ఇందిరమ్మ అంటుంటే నాపై మరింత బాధ్యత పెరుగుతుంది. 40 ఏళ్ల క్రితం చనిపోయిన ఇందిరను ఇప్పటికీ గుర్తు పెట్టుకున్నారు. ఆమెను స్మరించుకుంటూ నేను తప్పుడు హామీలు ఇవ్వలేను. నిజాయతీగా జవాబుదారీగా ఉంటాం. కొంత మంది మతం పేరుతో మీ భావోద్వేగాలను రెచ్చగొడ తారని అన్నారు. తెలంగాణ అమరవీరులు తెలంగాణ కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్నారు. యువత ఆశలను నెరవేర్చడానికి తెలంగాణ ఏర్పాటు అయింది. నీరు, నిధులు, నియామకాల కోసం ఉద్యమించారు. రాష్ట్రంలో యువత త్యాగాలు చేసి తెలంగాణ సాధించుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం యువకులకు 3 వేల భృతి ఇస్తాం అన్నారు. ఇచ్చారా? 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఉద్యోగాల భర్తీ లేదు.. భృతి లేదు. చాలా హామీలు ఇచ్చారు. ఒక్కటి నెరవేరలేదు. తక్కువ మంది పాఠశాలలో చేరుతున్నారు. పాఠశాలలో సౌకర్యాలు లేవు. తెలంగాణ మీది. మీ త్యాగాల వల్ల వచ్చింది.. తెలంగాణను బాగు చేస్కోవడం మీమీద ఎక్కువ బాధ్యత ఉంది. మీరు చైతన్యంతో ఉండి పని చేయాలి.. లేకపోతే నష్టపోయేది యువతనే అని హెచ్చరించారు. ' నన్ను నయా ఇందిరమ్మ అంటున్నారు. ఇది మామూలు మాట కాదు.. ఇది పెద్ద మాట.. ఇందిరమ్మ 40 ఏళ్ల కింద దేశం కోసం త్యాగం చేసిన ఇంకా మీరు గుర్తు పెట్టుకున్నారు. సోనియమ్మను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ బిడ్డను నేను. ఎన్నికల ముందు దేశం కోసం, ధర్మం కోసం మాట్లాడతారు. ఎన్నికల తర్వాత చేతులు దులుపుకుంటారు. మీరు బైబై మోదీ, బైబై కేసీఆర్ అనాలి. మేం ఇచ్చిన యూత్ డిక్లరేషన్ విషయంలో మేం మాట్లాడుతున్నాను. మేమూ సరిగ్గా పని చెయ్యకపోతే మమ్మల్ని కూడా తొలగించండి. యూత్ డిక్లరేషన్ విషయంలో మేం డిక్లరేషన్ అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీది. మేము అమలు చేయకపోతే మా ప్రభుత్వాన్ని దించేయండని పిలుపునిచ్చారు. తెలంగాణ ఏర్పడ్డాక 8 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ప్రియాంక అన్నారు. నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇస్తామన్నారు.. ఇప్పుడు ఏమైంది అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు రూ. 4 వేలు భృతి ఇస్తామని ప్రకటించారు. యువతకు రూ. 10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగాలు లేక లక్షలాది మంది నిరుద్యోగులు అల్లాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మరో పక్క పరీక్షల పేపర్లు లీక్ అవుతున్నాయని, పేపర్ లీక్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. 9 ఏళ్లలో ప్రభుత్వం ఒక్క యూనివర్సిటీ ఏర్పాటు చేయలేదని, ప్రైవేట్ యూనివర్సిటీలకు మాత్రం అనుమతులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ఏర్పడిందని... శ్రీకాంతాచారి వంటి ఎంతో మంది అమరవీరుల ఆకాంక్షలతోనే తెలంగాణ కల సాకారమైందని ప్రియాంక గాంధీ అన్నారు. ఏ ఒక్కరో పోరాడితే తెలంగాణ రాలేదని చెప్పారు. త్యాగం అంటే ఏంటో తన కుటుంబానికి కూడా తెలుసని ప్రియాంక పేర్కొన్నారు. ఎంతో మంది అమరులు..త్యాగమూర్తుల బలిదానాలు వృథా కావొద్దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు విహెచ్, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, సంపత్ కుమార్, మధుయాష్కీ ఇతరనేతలు పాల్గొన్నారు.



## అందుబాటులోకి ఆర్టీసీ
# టి-24 టిక్కెట్

**మొదటిపేజీ తరువాయి..**
రూ.10 తగ్గించి రూ.80కే అందించాలని నిర్ణయించింది. ఈ కొత్త టి-24 టికెట్ ధర మంగళవారం నుంచి అందుబాటులోకి వస్తుంది. సిటీ పరిధిలో తిరిగే ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోని కండక్టర్ల వద్ద ఈ టికెట్లు అందుబాటులో ఉంటాయి. ప్రయాణికుల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అందుబాటులోకి తెచ్చిన టి-24 టికెట్‌కు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని టీఎస్ఆర్టీసీ ఛైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. సిటీ బస్సుల్లో 24 గంటల పాటు ప్రయాణించే ఆ టికెట్ ధరను రూ.100 నుంచి రూ.90కి సంస్థ ఇటీవల తగ్గించింది. కొత్తగా సీనియర్ సిటీజన్లకు రూ.80కే ఆ టికెట్‌ను అందిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రయాణికులు టి-24 టికెట్లను ఎక్కువగా కొనుగోలు చేసి బస్సుల్లో ప్రయాణి స్తున్నారు. ఆ ధర తగ్గింపు తర్వాత ప్రతి రోజు సగటున 40 వేల వరకు టి-24 టికెట్లు అమ్ముడవుతున్నాయి. గతంలో రోజుకి 25 వేలు మాత్రమే ఉండే ఆ సంఖ్య గణనీయంగా పెరిగింది. మహిళా ప్రయాణికులకు మరింతగా దగ్గరఅయ్యేందుకు రూ.80కే టి-24 టికెట్ అందించాలని సంస్థ నిర్ణయించిందని వారు పేర్కొన్నారు. సంస్థ ఏ కార్యక్రమం తీసుకువచ్చిన ప్రజలు ప్రోత్సహిస్తున్నారని, వారి ఆదరణ మరువ లేనిదని సంస్థ ఛైర్మన్, గోవర్ధన్, ఎండీ వీసీ సజ్జనర్, అన్నారు. మహిళలు, సీనియర్ సిటీజన్ల కోసం టి-6 టికెట్ ను ఇటీవల ప్రారంభించామని, రూ.50 కి ఆ టికెట్ ను కొనుగోలు చేస్తే ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వారు ప్రయాణించవచ్చని చెప్పారు. అలాగే, కుటుంబ సభ్యులు, స్నేహితుల సౌకర్యార్థం ఎఫ్-24 టికెట్ ను అందుబాటులోకి తెచ్చామని వివరించారు. వీకెండ్స్, సెలవు రోజుల్లో రూ.300 చెల్లించి నలుగురు 24 గంటల పాటు ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. హైదరాబాద్ సిటీలో తీసుకువచ్చిన టి-24, టి-6, ఎఫ్-24 టికెట్లను కొనుగోలు చేసి.. క్షేమంగా, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. మెరుగైన, నాణ్యమైన సేవలందిస్తోన్న టీఎస్ఆర్టీసీని ప్రజలు ఆదరించాలని కోరారు.


# అందుబాటులోకి ఆర్టీసీ టి-24 టిక్కెట్

**మొదటిపేజీ తరువాయి..**
రూ.10 తగ్గించి రూ.80కే అందించాలని నిర్ణయించింది. ఈ కొత్త టి-24 టికెట్ ధర మంగళవారం నుంచి అందుబాటులోకి వస్తుంది. సిటీ పరిధిలో తిరిగే ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోని కండక్టర్ల వద్ద ఈ టికెట్లు అందుబాటులో ఉంటాయి. ప్రయాణికుల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అందుబాటులోకి తెచ్చిన టి-24 టికెట్‌కు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని టీఎస్ఆర్టీసీ ఛైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. సిటీ బస్సుల్లో 24 గంటల పాటు ప్రయాణించే ఆ టికెట్ ధరను రూ.100 నుంచి రూ.90కి సంస్థ ఇటీవల తగ్గించింది. కొత్తగా సీనియర్ సిటీజన్లకు రూ.80కే ఆ టికెట్‌ను అందిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రయాణికులు టి-24 టికెట్లను ఎక్కువగా కొనుగోలు చేసి బస్సుల్లో ప్రయాణి స్తున్నారు. ఆ ధర తగ్గింపు తర్వాత ప్రతి రోజు సగటున 40 వేల వరకు టి-24 టికెట్లు అమ్ముడవుతున్నాయి. గతంలో రోజుకి 25 వేలు మాత్రమే ఉండే ఆ సంఖ్య గణనీయంగా పెరిగింది. మహిళా ప్రయాణికులకు మరింతగా దగ్గరఅయ్యేందుకు రూ.80కే టి-24 టికెట్ అందించాలని సంస్థ నిర్ణయించిందని వారు పేర్కొన్నారు. సంస్థ ఏ కార్యక్రమం తీసుకువచ్చిన ప్రజలు ప్రోత్సహిస్తున్నారని, వారి ఆదరణ మరువ లేనిదని సంస్థ ఛైర్మన్, గోవర్ధన్, ఎండీ వీసీ సజ్జనర్, అన్నారు. మహిళలు, సీనియర్ సిటీజన్ల కోసం టి-6 టికెట్ ను ఇటీవల ప్రారంభించామని, రూ.50 కి ఆ టికెట్ ను కొనుగోలు చేస్తే ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వారు ప్రయాణించవచ్చని చెప్పారు.

అలాగే, కుటుంబ సభ్యులు, స్నేహితుల సౌకర్యార్థం ఎఫ్-24 టికెట్ ను అందుబాటులోకి తెచ్చామని వివరించారు. వీకెండ్స్, సెలవు రోజుల్లో రూ.300 చెల్లించి నలుగురు 24 గంటల పాటు ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. హైదరాబాద్ సిటీలో తీసుకువచ్చిన టి-24, టి-6, ఎఫ్-24 టికెట్లను కొను గోలు చేసి.. క్షేమంగా, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవా లని సూచించారు. మెరుగైన, నాణ్యమైన సేవలందిస్తోన్న టీఎస్ఆర్టీసీని ప్రజలు ఆదరించాలని కోరారు.


## నేడు విధుల్లో చేరకుంటే
# ఉద్యోగాలు తొలగింపు

### జూనియర్ పంచాయతీ కార్యదర్శుల అల్టిమేటమ్
### ప్రభుత్వ కార్యాదర్శి నోటీసులు జారీ

హైదరాబాద్,మే8,(ప్రజా మంటలు) :జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ మేరకు జూనియర్ పంచాయితీ కార్యదర్శకులకు నోటీసులు జారీ చేసింది. మే 9వ తేదీ మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు విధుల్లో చేరాలని అల్టిమేటం జారీ చేసింది.



విధుల్లో చేరకుంటే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని నోటీసుల్లో పేర్కొంది. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా ఈ మేరకు నోటీసులు జారీ చేశారు. తమను రెగ్యులర్ చేయాలనే డిమాండ్‌తో జూనియర్ పంచాయతీ సెక్రటరీ జేపీఎస్‌లు ఏప్రిల్ 28 నుంచి సమ్మె చేస్తున్నారు. జూనియర్ పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ పిలుపు మేరకు ఏప్రిల్ 13 తేదీన ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చారు. ఆ తర్వాత 15 రోజుల నోటీసు పీరియడ్ ఇచ్చినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో ఏప్రిల్ 28వ తేదీ నుంచి జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నిరవధిక సమ్మెకు దిగారు. గత 11 రోజులుగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సమ్మె చేస్తున్నా..ప్రభుత్వం పట్టించుకోలేదు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టినా..ఎలాంటి స్పందన రాలేదు. ఊరాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం జేపీఎస్‌ల ప్రొబెషనరీ గడువు ఏప్రిల్ 11తో పూర్తయింది. అయినప్పటికీ ప్రభుత్వం రెగ్యులరైజేషన్ గురించి ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వలేదు. ఈ కారణంగానే జూనియర్ పంచాయితీ సెక్రటరీలు సమ్మెబాట పట్టారు. 2019 ఏప్రిల్ 12న విధుల్లో చేరిన జేపీఎస్ లను మూడేళ్ల ప్రొబెషనరీ కాలం తర్వాత రెగ్యులరైజ్ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆ తర్వాత మరో ఏడాది ప్రొబెషనరీ కాలాన్ని పెంచింది. మొత్తం నాలుగేళ్లు ప్రొబేషనరీ కాలం ముగిసినా.. ప్రభుత్వం జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయడం లేదు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని అమలు చేస్తూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ప్రతి కార్యదర్శి క్రియాశీలంగా పనిశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ను వెంటనే రెగ్యులర్ చేస్తూ 6.0. విడుదల చేయాలి. గడిచిన 4 సంవత్సరాల ప్రొబెషనరీ కాలాన్ని సర్వీసు కాలంగా గుర్తించాలి. ప్రస్తుతం పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను అందరినీ ప్రమోట్ చేస్తూ పని చేసిన కాలాన్ని ప్రొబెషనరీ పిరియడ్లో భాగంగా పరిగణించాలి. వారిని కూడా రెగ్యూలర్ చేయాలని కోరుతున్నారు. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టి ఆదుకోవాలన్నారు.

# ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ విస్తరణ

### శంకుస్థాపన చేసిన మంత్రి కెటిఆర్

మంచిర్యాల,మే8,(ప్రజా మంటలు) : మంచిర్యాల జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటించారు. దేవాపూర్‌లోని ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ విస్తరణకు మంత్రులు ఇద్రకరణ్ రెడ్డి, మహమూద్ అలీతో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం బెల్లంపల్లిలో రూ.30 కోట్లతో చేపట్టిన రోడ్ల నిర్మాణానికి, రూ.44 కోట్లతో చేపట్టిన మిషన్ భగీరథ పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. బెల్లంపల్లి పాలిటెక్నిక్ కాలేజీలో ఎస్సీ, ఎస్టీ వసతి గృహాన్ని ప్రారంభించారు. ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీలో రూ.2 వేల కోట్లతో చేపట్టిన 4వ ప్లాంట్ ఏర్పాటుతో పర్యావరణ కాలుష్యం లేకుండా, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని మంత్రి కేటీఆర్ సూచించారు. కొత్త ప్లాంట్‌లో దేవాపూర్ గ్రామస్తులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల న్నారు. బెల్లంపల్లి యువతకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు వచ్చేలా చేయాలని వెల్లడించారు. వన రక్షణకు ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం కృషి చేయాలని సూచించారు.



## హైదరాబాద్‌కు చేరుకున్న ప్రియాంక

**మొదటిపేజీ తరువాయి..**
ఘనంగా స్వాగతించారు. వెంటనే అక్కడి నుంచి సరూర్ నగర్ బయలుదేరారు.

ముందుకు ఎల్బీ నగర్ చౌరస్తాకు చేరుకోనున్న ప్రియాంకగాంధీ..అక్కడ శ్రీకాంతాచారి విగ్రహానికి నివాళులు అర్పించి సరూర్ నగర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత సరూర్ నగర్ యువ సంఘర్షణ సభ వేదికకు ప్రియాంక గాంధీ చేరుకున్నారు. ఎల్బీనగర్ శ్రీకాంతాచారీ విగ్రహం నుంచి కాంగ్రెస్ ర్యాలీ ప్రారంభం అయ్యింది. ప్రియాంక కాన్వాయ్ భారీ భద్రత మధ్య కొనసాగించారు. ఇందులో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, భట్టి విక్ర మార్క, ఇతర కాంగ్రెస్ నేతలు అక్కడకు చేరుకున్నారు. ఎల్బీనగర్‌కు ప్రియాంక గాంధీ చేరుకున్నాక... శ్రీకాంతాచారీ, అబేడ్కర్, మహత్మజ్యోతిబా పూలే, జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా సరూర్ నగర్ స్టేడియంకు చేరుకున్నారు.



## మత మౌఢ్యంపై
# పోరాడాల్సిందే

**మొదటిపేజీ తరువాయి..**
అనంతరం మాట్లాడుతూ.. ఇంతటి ఆధ్యాత్మిక వాతావరణంలో మీ మధ్య ఉన్నందుకు సంతోషంగా ఉందన్నారు. మనుషులు, ప్రాంతాలు, దేశాలు వేరైనా పూజించే పరమాత్ముడు ఒక్కడేనని చెప్పారు. ఆలయం సామాజిక సాంత్వన కేంద్రమని వెల్లడించారు. హరేకృష్ణ ఫౌండేషన్ అక్షయపాత్ర ద్వారా అన్నదానం చేయడం గొప్ప విషయమని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో ధనవంతులు కూడా రూ.5 భోజనం తింటున్నారని చెప్పారు. ఎంతో చిత్తశుద్ధి ఉంటేనే అక్షయపాత్ర లాంటి కార్యక్రమాలు నడుస్తాయన్నారు. కరోనా సమయంలో హరేకృష్ణ ఫౌండేషన్ ఎన్నో సేవలు అందించిందని కొనియాడారు. అన్ని ఆపద సమయాల్లో ప్రజలకు అండగా నిలిచిందని చెప్పారు. హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్నదని వెల్లడించారు. నగరంలో హరేకృష్ణ ఆలయం నిర్మించడం మంచి పరిణామని చెప్పారు. ఆలయ నిర్మాణానికి రూ.25 కోట్లు ఇస్తామని ప్రకటించారు. విశ్వశాంతి కోసం మనం ప్రార్థన చేయాలని సూచించారు. మనశ్శాంతి కోసం ప్రస్తుతం చాలామంది మ్యూజిక్ థెరపీ తీసుకుంటున్నారని చెప్పారు. యాదాద్రి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించామని తెలిపారు. వేములవాడ, కొండగట్టు ఆలయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు, మంత్రి సబితా ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ బాగోగులు చూడటం లేదని ప్రజావాణిలో పిర్యాదు చేసిన కూతురు అనంత లక్ష్మి

**జగిత్యాల, మే 8 (ప్రజా మంటలు):** సవతి తల్లి అనే కారణంతో తల్లి బాగోగులు చూడటం లేదని కూతురు అన్న పైన జగిత్యాల ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఘటన జగిత్యాల జిల్లాలో చోటు చేసుకుంది. స్థానిక భవానీనగర్ కు చెందిన బొందుకూరు



అనంతలక్ష్మి తన తండ్రి రామస్వామి మరణం తర్వాత తల్లి సింహారాజు దేవేంద్ర బాగోగులు చూస్తూ వస్తుంది. అయితే తన అన్న అయిన సింహారాజు గంగాధర్ తన తల్లిని మొత్తానికే పట్టించుకోవడం లేదని ఈ విషయమై ఇప్పటికే ఆర్డీఓ కార్యాలయం లో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. విచారణ జరిపిన ఆర్డీఓ ఇద్దరినీ చెరో ఆరు నెలలు వంతుల వారీగా చూసుకోవలసిందిగా సూచించినట్లు అనంతలక్ష్మి తెలిపింది.అయినప్పటికీ అన్న సింహారాజు గంగాధర్ ఇప్పటికి తన తల్లి బాగోగులు చూడటం లేదని పట్టించుకోవడం లేదని ఆరోపించింది. కాబట్టి తగు న్యాయం చేయాలనీ ఫిర్యాదులో విన్నవించిన కూతురు అనంత లక్ష్మి

## ఘనంగా సంకష్ట హార చతుర్థి వేడుకలు

**కోరుట్ల టౌన్ మే 09 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని సంకల్ప విఘ్నేశ్వర ఆలయంలో సోమవారం సంకష్ట హర చతుర్థి ని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు దేశ్ ముఖ్ ఫణింద్ర శర్మ వైదిక



నిర్వహణలో ఉదయం గణపతి, గౌరీ పూజ పుణ్యాహవచనం, కలష స్థాపన తర్వాత స్వామి మూలవిరాట్టుకు ఫల, పంచామృత అభిషేకం నిర్వహించారు. స్థాపితా దేవతా హెూమం పూర్ణహుతి తో చతుర్తి వేడుకలు ముగిశాయి. ఆలయ అధ్యక్షులు కొత్త సురేష్ మాట్లాడుతూ సాయంత్రం స్వామి వారి ఉత్సవ విగ్రహానికి అభిషేకం తర్వాత అన్న దానం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని మైలారాపు అంజయ్య భవాని వారి కుమారుడు లవకుమార్ సరిత అన్న దాతలుగా వ్యవహరించారని తెలిపారు ఈ కార్యక్రమం లో ఆలయ కోశాధికారి కోటగిరి చంద్రపాల్, మనతెలంగాణా రిపోర్టర్ బట్టు హరికృష్ణ, బెజ్జరపు చెందు, డా :రాజ గంగారాం, కము టాలా రవీందర్ మరియు వేద పండితులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, బ్రహ్మన్న గారి అరుణ్ శర్మ, చింత సునీల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎం.పి.టి.సి. గుగ్గిల్ల నర్సయ్య ఆధ్వర్యంలో ఛలో సరూర్ నగర్

**జనగామ మే 08 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ సరూర్ నగర్ లో ప్రియాంక గాంధీ యూత్ డిక్లేషన్ చేయనున్న సందర్భంగా నిర్వహిస్తున్న నిరుద్యోగ నిరసన బహిరంగ సభకు జనగామ జిల్లా లింగాల గణపురం మండలం నేలపోగుల



గ్రామం నుండి నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిల నర్సయ్య ఆధ్వర్యంలో ఛలో సరూర్ నగర్ కు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు.ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ సభ్యులు జోగురాజు, యువ నాయకులు గైని ప్రవీణ్, గుగిల్ల ప్రభాకర్, కె. భాస్కర్, వడ్లకొండ సత్తయ్య,ఆకుల యాకన్న, మైల రాజు, సాగర్, ఉదయ్, అరుణ్, సుమంత్, ఉదయ్ శివశంకర్, కార్యకర్తలతో కలిసి వాహనాల్లో బయలుదేరారు.



మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు సరూర్ నగర్ లో జరిగే " యువ నిరుద్యోగ సంఘర్షణ సభ" కు భారీగా తరలిన జనగామ పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు

# పేదింటి ఆడబిడ్డలకు పెద్దన్న కేసీఆర్

- గోదావరి జలాలతో గౌరవెల్లి ప్రాజెక్టును నింపి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాం
- సుందరగిరి దేవస్థానం ఘాట్ రోడ్‌తో పాటు కళ్యాణ మండపం ఏర్పాటు
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

**చిగురుమామిడి మే 08 ( ప్రజామంటలు):** చిగురుమామిడి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు 21,02,436 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను 21 మంది లబ్దిదారులకు మరియు సీఎం సహాయ నిధి నుండి మంజూరైనా రూ.4 లక్షల 78 వేల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను 19 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... .హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 11వేల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, ఒక్క చిగురుమామిడి మండలంలో ఇప్పటివరకు 14 కోట్ల 17 లక్షల 71 వేల 604 రూపాయల విలువగల చెక్కులను 1501 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేయడం జరిగింది. అన్ని వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారు అని అన్నారు. అంతకుముందు సుందరగిరి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన పాలకవర్గం అధ్యక్షులు గందే సంపత్ తో పాటు పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరై శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్ మాట్లాడుతూ.... మరో తిరుమల తిరుపతి దేవస్థానం వలే సుందరగిరి దేవస్థానానికి సైతం నలుమూలల నుండి భక్తులు రావడం జరుగుతుందని ఈ దేవస్థాన అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయిస్తామన్నారు. త్వరలోనే దేవస్థానంలో కళ్యాణమంటపం ఏర్పాటుతో పాటు ఘాట్ రోడ్ నిర్మాణం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో పాల ఉత్పత్తి దారుల సంస్థ నూతన భవనాన్ని కరీంనగర్ డైరీ సంస్థ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. పాడి పరిశ్రమకు గ్రామాల్లో కరీంనగర్ డైరీ ఎంతో కృషి చేస్తుందని కళ్యాణానికి పుస్తె మట్టెలు చదువుకు స్కాలర్షిప్పులు మరణిస్తే 50000 ప్రమాద బీమా వంటివి ఎన్నో పథకాలను కరీంనగర్ డైరీ అందించడం అభినందనీయం అన్నారు చిగురుమామిడి మండల కేంద్రంలో అధ్యక్షులు పన్యాల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన పక్క భవనాన్ని నిర్మించడం పట్ల అధ్యక్షుని సన్మానించి అభినందించారు. అనంతరం రైతు వేదికల ఏర్పాటు చేసిన సమావేశంలో 2014 ముందు ఆడపిల్లల పెళ్లి చేయాలంటే పేదవాళ్లు అప్పు చేసి పెళ్లి చేసేవారని టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ దూసుకుపోతోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక పథకాలతో పేదలను అక్కున చేర్చుకున్న ప్రభుత్వ కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం ఒక్కటే. ప్రజలకు అందాల్సిన సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతోంది అని









ఆడబిడ్డలకు మేనమామగా మారి 1,00,116 రూపాయలను పేద ప్రజలకు చెక్కుల రూపంలో నేరుగా ఇస్తున్నాం. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపేందుకు ఈ ప్రభుత్వం పని చేస్తుంది. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఆడబిడ్డలకు ఒక భరోసాగా ఉంది. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా ఇవ్వలేదు. భారతదేశంలో ఆడబిడ్డల పెళ్లిళ్ల కొరకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు నిరుపేదలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని కరోనా లాంటి సంక్షోభంలో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమానికే పెద్ద పీట వేశారు. సబ్బండ వర్ణాల సంక్షేమమే ధ్యేయంగా తెరాస ప్రభుత్వం పని చేస్తోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి గీకురూ రవీందర్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, తాసిల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్, ఎంపీడీవో మామిడి నరసయ్య, వివిధ శాఖల అధికారులు వైస్ ఎంపీపీ బేతి రాజు రెడ్డి, వైస్ చైర్మన్ కర్వేద మహేందర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా మెంబర్ సాంబారు కొమురయ్య, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మామిడ అంజయ్య, ఇన్చార్జి కర్ర రవీందర్ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, కరీంనగర్ డైరీ మేనేజర్ చింతపూల నాగయ్య, డైరీ సూపర్వైజర్ అప్పల మల్లయ్య, టైర్ అధ్యక్షులు పన్యాల శ్రీధర్ రెడ్డి, రైతులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందుర్తిలో ఘనంగా ఎల్లమ్మ తల్లి జాతర

- పెద్ద ఎత్తున బోనాలు సమర్పించిన భక్తులు

**చిగురుమామిడి మే 08 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో మాత మావురాల శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కళ్యణోత్సవమ్ సందర్భంగా ఎల్లమ్మ జాతర గత



మూడు రోజులు గా అంగరంగ వైభవంగా గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు ఆదివారం రోజున అమ్మవారిని ఉదయం నుండే భక్తులు బారులు తీరారు తండోప తండాలుగా కరీంనగర్ సిద్దిపేట జిల్లాలతో పాటు హైదరాబాద్, గోదావరిఖని, భీమండి, బాంబే, బెంగళూరు తదితర పట్టణాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి కోరిన కోరికలు తీర్చే శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో పోచమ్మ తల్లికి బోనాలతో పాటు ఎల్లమ్మ తల్లికి బోనాలు చెల్లించి నైవేద్యం సమర్పించే ఒడి బియ్యము పోసి మొక్కులు అప్పచెప్పారు. సాయంకాలం గౌడ కులస్తులు బోనాలతో డప్పు చప్పుల మధ్య డిజె సాంగ్స్, ఆటపాటలతో బైండ్ల వారి ఆటపాట మాటతో పాటు ఎల్లమ్మ తల్లి దేవాలయ ఆవరణ ప్రాంగణంలో మేక పిల్లలను గావ్ పట్టడం జాతర ప్రత్యేకత ఎల్లమ్మ తల్లి ఉదయం నుండే ప్రముఖులతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శించుకోవడం జరిగింది గ్రామ సర్పంచ్ అందే స్వరూప పెద్ద స్వామి, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి ప్రముఖ బిల్డర్ నందికొండ తిరుపతిరెడ్డి లు ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు



చేశారు వారికి గౌడ సంఘ నాయకులు అమ్మవారి కండువాతో ఘనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ.... మునుపెన్నడూ లేని విధంగా ఇందుర్తి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈ సంవత్సరం ఎల్లమ్మ దేవాలయాన్ని రంగులతో సుందరీకరణ తీర్చిదిద్దడంతో పాటు మాత గుడి నిర్మించి దేవాలయ ఆవరణ చుట్టు చలువ పందిర్లు, టెంటు, లైటింగ్ సౌండ్స్ తోపాటు భక్తులకు చల్లని నీరును ఏర్పాటు చేయడం పట్ల గౌడ కులస్తులను అభినందించారు. దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఇంకెవరైనా దాతలు కూడా ముందుకు వచ్చి దేవాలయ అభివృద్ధిలో పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గట్టు మొగిలి ఆకుల శ్రీను చెప్యాల మురళీ మనోహర్ గౌడ్ దుంబాల వెంకటేష్ గౌడ్ బుర్ర సత్యనారాయణ గౌడ్. తీగల శ్రీనివాస్. అరవింద్ గౌడ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ భాస్కర్

- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం


**జగిత్యాల మే 8 (ప్రజా మంటలు):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 32 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ సోమవారం వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్, గల్ఫ్ కు పంపిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసిన సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కొడిమ్యాల మండలానికి చెందిన ఒక వ్యక్తి 9 మందిని మలేషియాకు పంపిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసిన విషయంలో విచారణ జరిపి కేసు నమోదు చేయాల్సిందిగా మల్యాల సి.ఐ. రమణమూర్తి ని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి



సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించాలి

**జనగామ మే 08 (ప్రజామంటలు):** భారతదేశంలో ఉన్న పౌరులందరికీ భారత రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా పంపిణీ చేసి, గ్రంథం పై అవగాహన కల్పించి శిక్షణ ఇవ్వాలని జనగామ మండల తహసిల్దార్ కు ధర్మ సమాజ్ పార్టీ ఆద్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలోని వివరాలు ఇలా ఉన్నాయి.



భారత రాజ్యాంగం పట్ల నూటికి 90 శాతం ప్రజలకు అవగాహన లేదని,పార్లమెంటరీ, ప్రజాస్వామ్యం విఫలమై పోతుందని పేర్కొన్నారు. ప్రజలందరికీ భారత రాజ్యాంగంపై అవగాహన అవసరమని, పౌరులందరికీ ఉచితంగా పంపిణీ చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నట్లు వినతిపత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల ఉపాధ్యక్షులు అనిల్ మహరాజ్, మండల నాయకులు శేఖర్ మహరాజ్, మిద్దేపక రాజు మహరాజ్(వనిత మహారాణి), పరుశరాములు మహరాజ్,కనకయ్య మహరాజ్, రాజు మహరాజ్, శివకృష్ణ మహరాజ్, బాబురావు మహారాజ్, బిక్షపతి మహరాజ్ పాల్గొన్నారు. భారత రాజ్యాంగ ధర్మాన్ని మనం రక్షిస్తే- అది మనల్ని రక్షిస్తుంది.

## భారతదేశ పౌరులందరికీ రాజ్యాంగం ఉచితంగా పంపిణీ చేయాలి

### తహశీల్దార్‌కు వినతి పత్రం


**రాయికల్ మే 08 (ప్రజామంటలు):** రాయికల్ మండలం తహశీల్దార్ అబ్దుల్ మహమ్మద్ ఖయ్యుం కు ధర్మ సమాజ పార్టీ నాయకులు రాజ్యాంగం ఉచితంగా పంపిణీ చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల నాయకులు పాలెపు జీవన్ మాట్లాడుతూ... భారతదేశ పౌరులందరికీ భారత రాజ్యాంగ గ్రంథాన్ని



ఉచితంగా పంపిణీ చేయాలి అని, ఆ గ్రంథం పై అవగాహన, శిక్షణ కూడా ఇవ్వాలి.ఈ దేశాన్ని నడిపిస్తున్నది భారత రాజ్యాంగం, అలాంటి గ్రంథం పట్ల నూటికి 90 శాతం ప్రజలకు అవగాహన లేకనే పార్లమెంటరీ, ప్రజాస్వామ్యం విఫలమై పోతుంది. దీనివల్ల ప్రజా జీవితం అన్ని రంగాలలో అభివృద్ధి లేక అదోగతి పాలవుతున్నారు. భారత రాజ్యాంగం ద్వారా సామాన్య ప్రజలు, అవకాశాల్లో, అంతస్తులో ముందడుగు వేసి ప్రధాన స్రవంతిలో కలవడానికి ప్రజలందరికీ భారత రాజ్యాంగంపై అవగాహన అవసరం. అందుకే ఈ దేశ పౌరులందరికీ 'భారత రాజ్యాంగం' గ్రంథం ఉచితంగా పంపిణీ చేయమని మీ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలెపు జీవన్ మహారాజ్, ఉప అధ్యక్షులు స్వామి, కార్యవర్గ సభ్యులు, రంజిత్, పవన్, రాజ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు అశ్రురబ్, ప్రణయ్, మనోజ్, కోటేష్, ప్రశాంత్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి స్ఫూర్తితో గిరిజనులకు అండ దక్కాలి!

తెలుగుజాతి స్ఫూర్తి ప్రదాత, ఆదివాసీల ఆరాధ్య నేత అల్లూరి సీతారామరాజు అమరుడై 99 ఏళ్ళు పూర్తి చేసుకుని వందో సంవత్సరంలో అడుగుపెట్టబోతోంది. 1924 మే7న అల్లూరి సీతారామరాజును చెట్టుకు కట్టి కాల్చి చంపారు. ఆనాటికీ నేటికీ గిరిజనుల జీవితాల్లో ఎలాంటిమార్పూ చోటు చేసుకోలేదు. ఆనాటి దోపిడీ వ్యవహారం ఇంకాకొనసాగుతోంది. ఆదివాసుల హక్కులను స్వతంత్ర భారతంలోనూ కాలరాస్తున్నారు. అల్లూరి సీతారామరాజు నేతృత్వంలో... ఆదివాసీ మౌలిక సమస్యల పరిష్కారం కోసం, బ్రిటిష్ వలస పాలన అంతంకోసం 1922 ఆగస్టు నుండి 1924 జూన్ వరకు విశాఖ,గోదావరి మన్య ప్రాంతంలో మహోద్యమ పోరాటం సాగింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన ఈ పోరు స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో మన్యం విప్లవంగా ప్రాచుర్యం పొందింది. మన్య విప్లవం ప్రారంభమై వంద సంవత్సరాలవుతోంది. ఆ పోరాట లక్ష్యాలు నేటికీ నెరవేరలేదు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఓడించి దేశానికి స్వాతంత్ర్యం సాధించి 75 ఏళ్ళు అయ్యింది. కానీ దోపిడీ, పెత్తనం పోలేదు. తెల్లదొరలు పోయి నల్లదొరల పాలన వచ్చినా ప్రజల జీవితాల్లో మార్పు రాలేదు. దేశ సంపదను సామ్రాజ్యవాదులకు కట్టబెట్టే విధానాలతో దేశ ఆర్థిక సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తోంది. అల్లూరి మన్య విప్లవ పోరాట లక్ష్యమైన సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం నేడు మరింతగా ముందుకు తీసుకుపోవాల్సి ఉంది. అల్లూరి, మన్య పోరాట ఆదివాసీలు ఏ మౌలిక సమస్యల పరిష్కారం కోసమైతే పోరాడారో అవి నేటికీ పరిష్కారం కాలేదు. భారత రాజ్యాంగంలో ఆదివాసీలకు కొన్ని రక్షణలు, హక్కులు కల్పిస్తూ 5,6 షెడ్యూళ్లలో పొందుపర్చారు. షెడ్యూల్ ప్రాంతంలో ఎన్ని చట్టాలు వచ్చినా అవేవీ అమలు కావడం లేదు. 1/70చట్టం ఉన్నప్పటికీ ఉత్తరాంధ్ర-గోదావరి మన్యంలో వేలాది ఎకరాలు అన్యాక్రాంతమైపోయాయి. వీటిని గిరిజనేతర భూస్వాములు నేటికీ చట్టవిరుద్ధంగా అనుభవిస్తున్నారు. కాంగ్రెస్ పాలన లో కేంద్రప్రభుత్వం అటవీ రక్షణ చట్టం తీసుకు వచ్చింది. ఈ చట్టం ఆదివాసీలకు అటవీ హక్కులు కల్పించి నప్పటికీ, వారి సాగు భూమికి,పోడు భూమికి పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వాలు నిరాకరిస్తూ వచ్చాయి. పోడు భూముల హక్కుల కోసం పోరాడుతున్న ఆదివాసీలపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపిస్తున్నారు. అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేదు. షెడ్యూల్ ప్రాంతంలో చట్టాలు ఉన్నప్పటికీ మైదాన ప్రాంత కాంట్రాక్టర్లు, పాలకపక్ష నేతలు యథేచ్ఛగా గనులు తవ్వి వందల కోట్లు ఆర్జిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ప్రధానంగా ఆదివాసీ కుటుంబాలే భూమిని, ఊరును, ఉపాధిని కోల్పోయారు. పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా వారికి న్యాయమైన నష్టపరిహారం ఇవ్వడంలేదు. షెడ్యూల్ ప్రాంతంలో నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు లేవు. షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీ ఉద్యోగాలకు జీవో నెం:3 రక్షణగా ఉండేది. దానిని సుప్రీం



కోర్టు కొట్టివేసింది. అనేక ఆదివాసీ వ్యతిరేక చర్యలు చేపట్టి ఆదివాసీల అస్థిత్వానికే ప్రమాదం తెచ్చిపెడుతోంది. ఆదివాసీ చట్టాలను సవరించి, రద్దుపర్చి తీవ్ర అన్యాయం చేస్తోంది. తెగల మధ్య అనైక్యతను పెంచే కుట్రలను చేస్తున్నారు. షెడ్యూల్ ప్రాంతంలో ఇన్ని అక్రమాలు జరుగుతున్నా గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడంలేదు. షెడ్యూల్ ప్రాంత చట్టాలను అమలు చేయడం లేదు. షెడ్యూల్ ప్రాంతంలో పంచాయితీలకు పీసా చట్టం ఉన్నప్పటికీ అమలు చేయడం లేదు. షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతర భూస్వాములు, వ్యాపారులు, కాంట్రాక్టర్ల కొమ్ముకాస్తున్నాయి.

ఆదివాసీ లకు అన్యాయం చేస్తు న్నాయి. నాడు బ్రిటిష్ ప్రభుత్వం ఆదివాసీలతో రోడ్లు, ఘాట్ రోడ్లు వేయించేది. కూలీ చెల్లించకుండా వెట్టిచాకిరీ చేయించేవారు. బ్రిటిష్ అటవీ విధానాన్ని కఠినంగా అమలు జరిపి ఆదివాసీ ల సాంప్రదాయక పోడు వ్యవసాయాన్ని నిషేధించారు. అటవీ ఉత్పత్తులను సేకరించడంపై ఆంక్షలు విధించారు. బ్రిటిష్ రెవెన్యూ చట్టాలు ఆదివాసీల స్వంత భూములను కోల్పోయే పరిస్థితి తీసుకు వచ్చింది. విశాఖ-గోదావరి మన్యంలో తమ జీవనానికి ఏకైక ఆధారమైన భూములను ఆదివాసీలు పెద్ద ఎత్తున కోల్పోయారు. దీనికి తోడు మైదాన ప్రాంతం నుండి వచ్చిన వ్యాపారులు, అటవీ కాంట్రాక్టర్లు యథేచ్ఛగా దోపిడీ సాగించడం, గిరిజనేతరులు పెద్ద ఎత్తున భూముల్ని స్వాధీనం చేసుకోవడం ఆదివాసీల సంప్రదాయ జీవన పరిస్థితిని అతలాకుతలం చేసింది. వారిలో తిరుగుబాటు ఆలోచనలకు కారణమైంది. ఆదివాసీ గూడేలన్నింటినీ పర్యటించి ఈ పరిస్థితులను అధ్యయనం చేసిన అల్లూరి మన్యం పోరాటానికి ఆదివాసీలను సమాయత్తం చేయ నారంభించాడు. ఆదివాసీ యువకులను ఎంపిక చేసుకొని సాయుధ శిక్షణ ప్రారంభించాడు. తాను స్వయంగా విల్లును, తుపాకిని ఉపయోగించడం నేర్పుకున్నాడు.1922 జనవరి నుండి ఆదివాసీలు వివిధ రూపాలలో తమ ధిక్కారాన్ని బ్రిటిష్ ప్రభుత్వానికి చూపించనారంభించారు. అలా మన్య తిరుగుబాటు మొదలైంది. అల్లూరి నాయకత్వ శిక్షణలో ఆగస్టు 22న 150 మంది ఆదివాసీ గెరిల్లాలు చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. ఇదే మన్య పోరాట తొలి ఘటనగా చరిత్రలో నిలిచిపోయింది. వెనువెంటనే కృష్ణదేవిపేట, రాజవొమ్మంగి, దేవిపట్నం పోలీస్ స్టేషన్లను ముట్టడించారు.ఈ పోరాట ఘటనల అనంతరం అన్నవరం పర్యటనకు వచ్చిన అల్లూరికి ప్రజలు జేజేలు పలికారు.మూడు సంవత్సరాల పాటు విశాఖ మన్యంలో ప్రారంభమైన పోరాటం గోదావరి మన్యం వరకూ పెద్దఎత్తున సాగింది.

ఈ పోరాటాన్ని బ్రిటిష్ ప్రభుత్వం తీవ్ర దమనకాండతో అణచివేసింది.ఈ పోరాటం అనాడు అణచివేయబడినా పోరాట లక్ష్యాల సాధన కోసం ఆదివాసీలు అప్పటి నుండి ఈనాటి వరకూ అనేక ఉద్యమాలు సాగిస్తునే ఉన్నారు. నేటికీ పోడు పట్టాల కోసం ఉభయతెలుగ రాష్ట్రాల్లో గిరిజనులు పోరాడుతున్నా వారికి న్యాయం దక్కడం లేదు. ప్రభుత్వాలు ఇప్పటికైనా అల్లూరిని స్ఫూర్తిగా తీసుకుని సమస్యలకు తెరదించాలి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## చిట్టి...ఓ మంచి కాకి!

ఒక చిన్నఅడవిలో చిట్టి అనే కాకి ఉండేది. ఒకరోజు దానికి అడవి బాట పక్కన పిచ్చిమొక్కలమధ్య బంగారుహారం కనిపించింది.ముక్కుతో పట్టుకుని ఎగిరి చెట్టుమీద కూర్చుంది. 'హారం తళతళ మెరిసిపోతూ ఎంత బాగుందో!' అనుకుంది .అక్కడే ఉన్న మరో కాకి సాయంతో మెడలో వేసుకుంది.

"హారం మెడలో ఉంటే నువ్వు చాలా అందంగా ఉన్నావు. పెళ్ళికూతురులా ఉన్నావు"అంది ఓకాకి.

హారంతో ఉన్న చిట్టిని అన్నికాకులకూ చూపాలని ఒక కాకి "కావ్.. కావ్" మని అరవసాగింది.కాకులన్నీ వచ్చి చుట్టూచేరి చిట్టీ హారంలో



మెరిసిపోతోందని ప్రశంసించాయి.

"మీరన్నది నిజమే కావచ్చు. కానీ ఈహారం నాది కాదు కదా! పోగొట్టుకున్నవాళ్లు ఎంత బాధపడుతుంటారో?వారికి తిరిగి ఇవ్వాలి. కానీ ఈహారం ఎవరిదో ఎలా తెలుస్తుంది?" అంది చిట్టి.

"పక్కపల్లెలో వాళ్లు పనులమీద పట్నానికి ఈ దారివెంట నడిచి వెళుతుంటారు కదా! వారిలో ఎవరో పోగొట్టుకుని ఉంటారు. ఈబాటవెంట ఎవరైనా వెదుకుతున్నారేమో చూద్దాం"అంది మరోకాకి.

వెంటనే కాకులు ఎగురుతూదారి పొడవునా చూశాయి. ఎవరూ కనిపించలేదు.

"ఎవరో హారాన్ని పోగొట్టుకున్నారు. ఎవరి కాలో తగిలి హారం రహదారిపక్కన మొక్కలమధ్య పడిఉంటుంది. పోగొట్టుకున్న మనిషి దారిపై వెదికి, కనిపించక వెళ్లిపోయి ఉంటాడు" అంది మరోకాకి.

" ఈహారాన్ని పోగొట్టుకున్న వారికివ్వడం ఎలా?"దిగులుగా అంది చిట్టి.

"నువ్వు ఇక్కడే ఉండు. అందరం పల్లెకెళ్లి ప్రతి ఇంటిదగ్గరా తిరిగి ఎవరు హారం గురించి మాట్లాడుకుంటూ దిగులుగా ఉన్నారో గమనించి వస్తాము" అంది పెద్దకాకి .

"ఆలోచన భలేగా ఉంది" అనుకుంటూ కాకులన్నీ పల్లెకు బయలుదేరాయి. కొద్దిసేపటి తర్వాత ఒకకాకి పరుగున వచ్చి చిట్టితో "ఒకఇంటిలో నందయ్య అనే అతను భార్యతో "హారం ఎక్కడ పడిపోయిందో అడవిదారిలో వెదికాను. ఎక్కడా కనిపించలేదు.' అంటూ ఉంటే నేను విన్నాను.హారం పోగొట్టుకున్నది అతడే" అని చెప్పింది.

వెంటనే చిట్టి ఆకాకివెంట నందయ్య ఇంటికి వెళ్లింది.హారాన్ని నందయ్య కిచ్చింది. నందయ్య ఆనందంగా భార్యతో "దొరికిన సొమ్ము నిలువదంటారు. కానీ హారం మనది కాకున్నా,నాకుదొరికినదైనా కాకిపుణ్యమా అని తిరిగి వచ్చింది చూడు." అన్నాడు. మరోకాకి చిట్టి అక్కడ ఉందని తెలుసుకుని వచ్చింది."ఒక ఇంటిలో మల్లన్న అనే అతను భార్యతో 'మనఖర్మ పిల్ల మెడలోని హారం ఎక్కడ పడిపోయిందో! ఎంతవెదికినా కనిపించలేదు'అంటూ ఉంటే నేను విన్నాను .వాళ్లపాప పుట్టినరోజని మల్లన్న పాపమెడలో హారం వేశాడు.అది కనిపించడం లేదట" అంది.

చిట్టీకి ఏంజరిగి ఉంటుందో అర్థమయింది.

మల్లన్న కూతురు మెడలోని హారంపాప ఆడుకుంటూ ఉంటే ఎక్కడో పడిపోయింది. అది నందయ్యకు దొరికింది. హారాన్ని వెంటనే అమ్మడానికి పట్నానికి తీసుకెడుతూ అడవిదారిలో పోగొట్టుకున్నాడు. అది తనకు దొరికిందని చిట్టీకి అర్థమయింది.

నందయ్య భార్య నందయ్యతో" నీస్నేహితుడు మల్లన్న తన కూతురు హారం ఎక్కడో పడిపోయిందని, ఎవరికైనా దొరికిందా? అని ఊరందరినీ అడిగాడు. అది నీకు దొరికిందని చెప్పకుండా వెంటనే అమ్ముకునే ప్రయత్నం చేశావు. దొరికిన సొత్తు పోతేనే ఎంతో బాధపడిపోయావు. అడవి దారి వెంట వెదికావు. కష్టపడి సంపాదించుకున్న హారం కనిపించకుంటే మల్లన్న ఎంత బాధపడతాడో అని నీవు ఏమాత్రం ఆలోచించలేదు. కాకికి హారం దొరికితే ఎవరు పోగొట్టుకున్నారో తెలుసుకుని తీసుకొచ్చి నీకుఇచ్చింది. ఆకాకికున్న గుణం నీకులేదు." అంది.

కాకికి ఉన్న నిజాయితీ తనకు లేకపోయినందుకు నందయ్య సిగ్గుపడ్డాడు.

వెంటనే నందయ్య హారాన్ని కాకికి ఇచ్చి నాలుగుఇళ్ళ ఆవలఉన్న మల్లన్నకు ఇవ్వమన్నాడు.ఈవిషయాలు ఏవీ మల్లన్నకు చెప్పవద్దని ప్రాధేయపడ్డాడు.

కాకి సంతోషంగా హారంతో మల్లన్న ఇంటివైపు ఎగురుతూ పోయింది.

- డి.కె.చదువులబాబు.
ప్రొద్దుటూరు.9440703716.

## సామాజిక సేవలకు ప్రతిరూపం దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

### మే 9... దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ వర్ధంతి

ఆమె ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి. దేశభక్తు రాలిగా, సామాజిక సేవా తత్పరు రాలుగా ... మరెవరూ చూపని ధైర్య సాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచి పోయారు. తెలుగు ప్రజలు గర్వించ దగిన ఉన్నత భావాలు కలిగిన



మహోన్నత వ్యక్తి. వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ. మేధావిగా, న్యాయ కోవిదు రాలుగా, మానవతా వాదిగా, ఆంధ్ర మహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా నిలిచిన ఆ ఉక్కు మహిళ దుర్గాబాయ్ దేశ్ ముఖ్. ఒక బాలికగా జాతీయోద్యమానికి ప్రేరేపితురాలై, జాతిపిత, చాచా నెహ్రూ లాంటి జాతీయోద్యమ నేతల మన్ననలను అందు కున్నారు. గాంధీజీ ఆంధ్ర రాష్ట్ర పర్యటనకు విరాళాల సేకరణ కోసం కాకినాడ వచ్చినపుడు ఆయన ప్రసంగాన్ని తెలుగులో చేసిన అనువాదానికి గాంధీజీ అభినందనలకు పాత్రు లైనారు. ఆ సందర్భంలో విరాళాలు సేకరించడమే కాక, మహాత్ముడు అడిగితే తన చేతి బంగారు గాజులు కూడా సమర్పించిన త్యాగమయి. కాకినాడలో 1923లో జరిగిన కాంగ్రెసు మహాసభలకు టికెట్టు లేకుండా వచ్చిన జవాహర్లాల్ నెహ్రూను అనుమతి లేదని వెనక్కి పంపిన ధీశాలి. దుర్గాబాయ్ చిన్ననాటి నుండే స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచు కున్నారు. తన 12 యేండ్ల వయసులో ఆంగ్ల విద్యపై పోరాటం చేశారు. ఆమె రాజమండ్రిలో బాలికలకు హిందీలో విద్యను అందించడానికి బాలికా హిందీ పాఠశాలను ప్రారంభించారు.

దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మద్రాసు ప్రెసిడెన్సి (ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్) లోని రాజమండ్రిలో, 1909 జూలై 15న సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన రామారావు, కృష్ణవేణమ్మ దంపతులకు జన్మించారు. పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసుల వారికీ విద్యాబోధన అందించారు. బెనారస్ విశ్వ విద్యాలయం నుండి మెట్రిక్యులేషన్, ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి ఎం.ఏ (పొలిటికల్ సైన్స్), 1942లో ఎల్. ఎల్.బి పూర్తిచేసింది. న్యాయశాస్త్ర చదువు పూర్తయ్యాక మద్రాసులో హైకోర్టులో సాధన ప్రారంభించారు. న్యాయ కోవిదురాలిగా, ప్రఖ్యాత క్రిమినల్ లాయర్‌గా పేరుగాంచారు.

ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు జైలు శిక్ష కూడా అనుభవించారు.

భారతదేశ రాజ్యాంగ సభ, ప్రణాళికా సంఘ సభ్యురాలు. ఆమె నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఎడ్యుకేషన్‌కు మొదటి చైర్ పర్సన్‌గా వ్యవహరించారు.1953 ఆగస్టులో భారత ప్రభుత్వంచే నెలకొల్పబడిన కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డుకు వ్యవస్థాపక అధ్యక్షురాలిగా, ఢిల్లీలో బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్‌కు అధ్యక్షురాలిగా పని చేశారు.

ఆమెను భారతదేశంలో సోషల్ సర్వీస్ మదర్‌గా పిలిచేవారు.

అనేక మహిళా సంస్థలు, సాంఘిక సంక్షేమ సంస్థలను ప్రారంభించి స్త్రీల అభ్యున్నతికి కృషిచేశారు. ఆమె ఆధ్వర్యంలో 1937లో చెన్నపట్నంలో (ప్రస్తుత చెన్నై లో) ఆంధ్ర మహిళా సభ స్థాపించ బడింది. హైదరాబాద్ లో ఆంధ్ర మహిళా సభను స్థాపించారు. ఇప్పటికీ పనిచేసే ఆసంస్థ పేరుతోనే ఆవీధిని పిలుస్తారు. అక్కడ వితంతువులకు,అనాథ స్త్రీలకు చదువు చెప్పించడం, రకరకాల పనులలో శిక్షణ ఇప్పించి వారి కాళ్ళమీద వారు నిలబడేటట్లుగా తయారు చేసేవారు. రాష్ట్ర మంతటా ఎన్నో కళాశాలలు, వసతిగృహాలు, నర్సింగ్ హోమ్‌లు, వృత్తి విద్యాకేంద్రాలు నెలకొల్పారు.

లిటిల్ లేడీస్ ఆఫ్ బృందావన్ అనే బాల సంఘాన్నికూడా స్థాపించారు. నర్సింగ్ కాలేజీ లను స్థాపించారు. ఆంధ్ర మహిళ పత్రికను స్థాపించి సంపాదకత్వం వహించారు.

1953 జనవరి 22న దేశ్‌ముఖ్ వివాహం దుర్గాబాయ్‌తో జరిగింది. అది ద్వితీయ, అంతర్రాష్ట్ర, ఆదర్శ వివాహం అయినందున దేశంలో గొప్ప సంచలనం సృష్టించింది. వారి పెళ్లి పత్రంపై నెహ్రూ, ఆచార్య కృపలానీ దంపతులు సాక్షులుగా సంతకాలు చేశారు.

దుర్గాబాయ్‌తో వివాహం జరిగిన తర్వాత మొదటి జన్మదినాన్ని ఆయన తన ఇంట్లో చాలా నిరాడంబరంగా జరుపు కున్నారు. ఈ సంగతి నెహ్రూకు తెలిసి, తీరిక చేసుకొని నెహ్రూ వాళ్ల ఇంటికి వెళ్లారట. 'ఏం దుర్గాబాయ్! దేశ్‌ముఖ్ నీ భర్తే కావచ్చు.. నా క్యాబినెట్ మంత్రి సుమా!' అని చమత్కరించారట.

ఆ దంపతులు ఇచ్చిన టీ బిస్కెట్ తీసుకుని నెహ్రూ మందహాసంతో వెళ్లిపోయారట. ఇలాంటి ఆప్యాయత ఈ రోజుల్లో కనిపించడం బహు అరుదు.

1971లో సాక్షరతా భవన్ ని ప్రారంభించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం దుర్గాబాయికి 1971లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. 1975లో భారత ప్రభుత్వం పద్మ విభూషణ పురస్కారంతో సత్కరించగా, అదే సంవత్సరం ఆయన సతీమణి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కూడా పద్మ విభూషణ్ పొందడం, భార్యా భర్తలు ఇద్దరూ ఒకే ఏడాది పురస్కార గ్రహీతలు కావడం విశేషం. ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్, 1971 - నెహ్రూ లిటరసీ అవార్డు (వయో జన విద్యాసేవలకు గుర్తింపుగా), యునెస్కో నుండి పాల్ జి. హాఫ్‌మన్ అవార్డు పొందారు.

అసమాన ప్రజ్ఞా పాటవాతో చిరకాలం గుర్తుండే కార్యక్రమాలకు పురుడు పోసిన దుర్గాబాయ్ 1981 మే 9వ తేదీన హైదరాబాదులో మరణించారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## ఔటర్ రింగ్‌రోడ్డు అవినీతిపై విమర్శలు

ఔటర్ రింగ్‌రోడ్డు అవినీతిపై అధికార బిఆర్ఎస్ నోరుమెదపడం లేదు. ఏదైనా ఆరోపణలు రాగానే అంతెత్తు ఎగిరిపడే నేతలు అసలు మట్లాడడం లేదు. మున్సిపల్ శ్రాఖ మంత్రికెటిఆర్ కూడా దీనిపై పెదవి విప్పడం లేదు. పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని బయట పడేశాక బిజెపి అందుకుంది. అయితే అవినీతి జరిగివుంటే.. లేదా నిబంధనలకు విరుద్ధంగా లీజ్ ఇచ్చివుంటే కేంద్రంలోని బిజెపి చర్యలు తీసుకోవచ్చు. నిజాలు నిగ్గు తేల్చవచ్చు. కానీ కేవలం ఆరోపణలకే పరిమితం అవుతోంది.



హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్డున ఓఆర్ఆర్ ప్రభుత్వం లీజుకు ఇచ్చే విషయంలో విపరీతమైన వివాదాలు నెలకొంటున్న వేళ నిజాలు నిగ్గు తేల్చాలి. కేవలం మున్సినల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అర్వింద్ కుమార్ మాత్రం ముక్తసరి ప్రకటన విడుదల చేసి చేతులు దులుపుకున్నారు. నిజానికి ఓఆర్ఆర్ ను 30 ఏళ్ల పాటు ప్రైవేటు కంపెనీకి లీజుకు ఇవ్వాల్సిన అవసరం ఏముందన్న దానికి అధికారపక్షం నుంచి సమాధానం రావడం లేదు. ఓఆర్ఆర్ లీజు తమ అనుకూలమైన వ్యక్తులకు ఇచ్చుకొని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టాలని చూస్తున్నారని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి విమర్శించారు. హెచ్ఎండీఏ కు ఓఆర్ఆర్ పై టోల్స్ వసూలు చేయడం ద్వారా రాబోయే 30 ఏళ్లలో రూ.75 వేల కోట్ల ఆదాయం వస్తుందని అన్నారు. లీజు ఏ కంపెనీకి టెండరు రావాలో ముందే సీఎం కేసీఆర్ నిర్ణయించారని ఆరోపించారు. ప్రైవేటీకరణకు తాము వ్యతిరేకమంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఓఆర్ఆర్‌ను ఎందుకు ప్రైవేటు సంస్థకు లీజుకు ఇచ్చిందని ప్రశ్నించారు. ఎన్‌హెచ్ఏఐ నిబంధనల ప్రకారం లీజు పక్రియ జరగడం లేదని ఆరోపించారు. పెరుగుతున్న జనాభా, వాహనాల సంఖ్యను బట్టి లీజు పరిమితిని తగ్గించుకోవచ్చని నిబంధనల్లో ఉందని, కానీ ప్రభుత్వం దాన్ని పట్టించుకోలేదు. ఓఆర్ఆర్‌ను 30ఏళ్ళ వరకు లీజ్‌కు ఇవ్వాల్సిన అవసరం ఏంటన్న దానికి మంత్రి కెటిఆర్ నుంచి సమాధానం రావడంలేదు. ఏప్రిల్ నెల సగటు టోల్ గేట్స్ నుండి వచ్చిన ఆదాయం రోజుకు కోటి ఎనభై ఐదు లక్షలు దాటింది. ఏడాదికి సుమారుగా 720 కోట్లు ఆదాయం వస్తోంది. ముప్ఫై ఏళ్లపాటు లీజుకు ఇవ్వడమంటే సుమారుగా ఇరవై వేల కోట్ల ఆదాయం వస్తుందని అంచనా. కానీ పిసిసిచీఫ్ 30వేల కోట్ల ఆదాయం వస్తుందన్నారు మరి అంతలా ఆదాయం వస్తున్న ఔటర్ రింగ్ రోడ్ టోల్ గేట్స్ లీజును అప్పనంగా ఓ కంపెనీకి కేవలం 7380 కోట్లకు 30 ఏళ్లపాటు ఎలా కేటాయిస్తారంటూ ఇటీవల ప్రశ్నించారు. వెంటనే ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టోల్ గేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ప్రభుత్వమే టోల్ గేట్ లను నిర్వహిస్తూ బ్యాంక్ నుండి నిధులు తెచ్చి బ్యాంక్ వడ్డీ చెల్లించినా మంచి లాభాలు వస్తాయని, అలాండిది ప్రజల సొమ్మును వేలకోట్ల రూపాయలు ఐఆర్‌బి అనే సంస్థకు అప్పగించడం వెనుక ఉన్న గూడుపుఠాణి బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అందులోనూ డిఫాల్టర్ గా ఉన్న ఐఆర్‌బి కంపెనీకి తిరిగి నిర్వహణ బాధ్యతలు అప్పగించడంపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ టోల్ గేట్ నిర్వహణ ఒప్పందం పక్రియ వెంటనే ఆపకపోతే కోర్టుకు వెళతామని హెచ్చరించారు. ఈ వ్యహారంపై సిబిఐ, ఈడిల కు ఫిర్యాదు చేయడంతోపాటు ఈ టోల్ గేట్ కుంభకోణంపై పోరాటం చేయనున్నట్లు బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావు తెలిపారు. ఔటర్ వ్యవహారంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా ఆరోపణలు చేశారు. ఇదేనా కేసీఆర్ చెప్పే గుణాత్మకమైన మార్పు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లీజుతో కల్వకుంట్ల కుటుంబం కొత్త నాటకానికి తెర తీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నమ్మించి గొంతు కోయడంలో కేసీఆర్ కుటుంబం ఆరి తేరిందని కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

## పోరాట పంథాను నేర్పిన విప్లవజ్యోతి అల్లూరి

అల్లూరి సీతారామరాజు1897 జులై 4న విశాఖ జిల్లా పాండ్రంగి గ్రామంలో తన తల్లి పుట్టింట పుట్టాడు. తండ్రి స్వగ్రామం ప్రస్తుత పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రం భీమవరం పట్టణానికి 10 కి.మీ. దూరంలో వున్న మోగల్లు గ్రామం. గోదావరి జలాలతో సస్యశ్యామలమైన ప్రాంతమిది. హైస్కూల్ లో చదువుతున్నప్పుడే నిరంతరం ఏదో ఆలోచనలు చేస్తున్న విలక్షణమైన విద్యార్థిగా ఉండే వాడు. ప్రముఖ స్వాతంత్య సమరయోధుడు, ఆయన సహాధ్యాయి మద్దూరి అన్నపూర్ణయ్య...అల్లూరి ఆలోచనలను కొన్నింటిని తన గ్రంథంలో పేర్కొన్నారు. అల్లూరి హైస్కూల్ విద్యార్థిగా ఉన్నప్పుడే లోకోద్ధరణకు ఉపకరించే విద్యయే నిజమైన విద్య అన్నారని అన్నపూర్ణయ్య రాశారు. అర్హతలు, అవకాశాలు ఉన్నా ప్రభుత్వ ఉద్యోగాలు, డబ్బు సంపాదన గురించి ఎన్నడూ ఆలోచించలేదు. ఏదో చేయాలనే నిరంతరం తపన పడేవాడు. ఈ ఆలోచనలను ఆచరణలో పెట్టడం కోసమే 1913-17 మధ్య తుని సమీప ప్రాంతంలో ఉన్న ఆటవీ ప్రాంతంలో సంచారం చేశాడు. ఆదివాసీ జీవితాలను తొలిసారిగా పరిశీలించాడు. 1916 ఏప్రిల్ 26న దేశ యాత్ర ప్రారంభించి ఉత్తర భారత దేశంలో విస్తృతంగా పర్యటించాడు. తొలి తరం కాంగ్రెస్ ఉద్యమ నాయకుడు సురేంద్రనాథ్ బెనర్జీని కలకత్తాలో కలిసి చర్చించాడు. స్వాతంత్ర్య సమర యోధుడు పృథ్వీసింగ్‌తో పరిచయం చేసుకున్నాడు. చిట్టగాంగ్ విప్లవ వీరులతో పరిచయాలు చేసుకొని ఆ పోరాట అనుభవాలను అవగాహన చేసుకున్నాడు. ఉత్తరదేశ యాత్రలు ముగించుకొని 1917 జులై 17న విశాఖ మన్యం కృష్ణదేవిపేటకు చేరుకున్నాడు. అప్పటికి ఆయన తన భవిష్యత్తు జీవిత మార్గాన్ని నిర్దేశించు కున్నట్టు స్పష్టమవుతుంది. మొదట విశాఖ మన్య ప్రాంతమంతా విస్తృతంగా పర్యటించి ఆదివాసీలకు బాగా చేరువయ్యాడు. కృష్ణదేవిపేట లోని ఓ కుటీరంలో ఆకులు, మూలికలతో ఆయుర్వేద వైద్యం చేయనారం భించాడు. తాండవ నది గట్టుపైన చిన్ని కుటీరం ఏర్పరచి ఆదివాసీలకు రాత్రి పాఠశాల నిర్వహించాడు. ఆదివాసీ గూడేలలో మద్యపానానికి వ్యతిరేకంగా ప్రచారం చేశాడు. మీ మధ్య వచ్చే వివాదాలను పోలీస్ స్టేషన్లు, కోర్టులకు పోకుండా మీ గ్రామాలలో మీరే పంచాయితీలు పెట్టుకొని పరిష్కరించుకోమని ఆదివాసీలకు చెప్పాడు. మొదటి దశలో ప్రజా సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించిన



అల్లూరి మలి దశలో సాయుధ పోరాటానికి సమాయత్తం కావాల్సిన పరిస్థితులు విశాఖ-గోదావరి మన్యంలో ముందుకు వచ్చాయి. మొదట దేశయాత్ర సందర్భంగా కాంగ్రెస్ సంస్థ ప్రభావంలో ఉన్నాడు. లక్నో కాంగ్రెస్ మహాసభకు కూడా వెళ్లాడు. 1922 ఫిబ్రవరి 12న గాంధీజీ పిలుపుతో సహాయ నిరాకరణ ఉద్యమం అర్ధంతరంగా నిలిపివేశారు. ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్న ఈ ఉద్యమం అర్ధంతరంగా నిలిపివేయడంతో భారత దేశంలోని అనేక మంది యువ స్వాతంత్ర్యోద్యమ నాయకులు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికి కొత్త మార్గాలను అన్వేషించడం ప్రారంభించారు. ఆంధ్ర ప్రాంతంలో అల్లూరి ఆ విధంగా కొత్త మార్గాన్ని చేపట్టాడు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ఓడించి దేశ స్వాతంత్ర్యాన్ని సాధించాలంటే సాయుధ పోరాటమే మార్గమని, మన్యం విప్లవం ప్రారంభించాలని నిశ్చయించుకున్నాడు. అదే అల్లూరిని విప్లవవీరుడిగా నిలిపింది. అయితే 1924 మే7న అల్లూరి సీతారామరాజును నాటి బ్రిటిష్ పాలకులకు చెట్టుకు కట్టి కాల్చి చంపారు.

# చోరీని అడ్డుకున్న యజమానిపై కత్తితో దాడి

## దొంగను అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్,మే8,(ప్రజా మంటలు) : నగరంలోని చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దుండగుడు రెచ్చిపోయాడు. ఓ ఇంట్లోకి చొరబడ్డ దుండగుడు నగదును అపహరించేందుకు యత్నించాడు. అడ్డొచ్చిన ఇంటి యజమానిపై దాడికి పాల్పడ్డాడు. చందానగర్‌లోని నెహ్రూనగర్ కాలానికి చెందిన దాసరి సాయిలు ఇంట్లోకి చొరబడ్డ దొంగ నగదును ఎత్తుకెళ్లేందుకు యత్నించాడు. కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా చించోల్లికి చెందిన అక్బర్ పాష(32)... ఇంట్లో ఎవరూ లేరని గమనించి ఇంట్లోకి చొరబడి రూ.1.17 లక్షల నగదు చోరికి యత్నించాడు. అయితే నిందితుడిని గమనించి ఇంటి యజమాని సాయిలు... పారిపోతున్న అతడిని అడ్డుకున్నాడు. దీంతో తన వెంట తెచ్చుకున్న కత్తితో సాయిలుపై దుండగుడు అక్బర్ పాషా దాడి చేశాడు. స్థానికుల సమాచారం మేరకు చందానగర్ పోలీసులకు ఘటనా స్థలికి చేరుకుని గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం సాయిలు ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిపారు. నిందితుడు అక్బర్ పాషాను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అమెరికాలో మరోమారు కాల్పుల కలకలం

## దుండగుడి కాల్పుల్లో తెలంగాణ యువతి దుర్మరణం

రంగారెడ్డి,మే8,(ప్రజా మంటలు) : అమెరికాలో మరోసారి తుపాకీ పేలింది. టెక్సాస్‌లోని ప్రీమియం ఔట్‌లెట్ మాల్‌లో దుండగుడు జరిపిన కాల్పుల్లో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. ఐదేళ్ల చిన్నారి సహా ఏడుగురు గాయపడ్డారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. కాగా.. టెక్సాస్ కాల్పుల్లో మృతి చెందిన వారిలో తెలంగాణకు చెందిన యువతి కూడా ఉంది. ఆమె పేరు ఐశ్వర్య తాటికొండ. ఐశ్వర్య తండ్రి నర్సిరెడ్డి రంగారెడ్డి జిల్లా కోర్టులో జడ్జిగా పని చేస్తున్నారు. టెక్సాస్ రాష్ట్రం డల్లాస్‌కు 25 కిలోమీటర్ల దూరంలోని అలెన్ ప్రీమియం ఔట్‌లెట్స్ అనే పెద్ద మాల్‌లో స్థానిక కాలమానం ప్రకారం శనివారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ మాల్‌లో120 వరకు వివిధ కంపెనీల స్టోర్లు ఉన్నాయి.

సెలవు రోజు కావడంతో విపరీతమైన రద్దీ ఉంది. అప్పుడే దుండగుడు మాల్ వద్దకు కారులో వచ్చాడు. కారు బయట ఆపి మాల్‌లోకి చొరబడి కాల్పులు జరిపాడు. కాల్పుల శబ్దం విని భయభ్రాంతులైన వందలాది మంది జనం ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బయటకు పరుగులు తీశారు. ఇంకొంత మంది ప్రాణాలు కాపాడుకునేందుకు మాల్‌లోనే దాక్కున్నారు. మృతుల్లో ఏడుగురు అక్కడికక్కడే చనిపోయారు. మరో ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఆ సమయంలో మాల్‌లోనే ఉన్న అలెన్ పోలీసు అధికారి ఒకరు అప్రమత్తమై దుండగుడిని కాల్చిచంపారు. అనంతరం ఎమ్జెర్గ÷న్సీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. మృతులను, దుండగుడిని గుర్తించాల్సి ఉందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు బైడెన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చిన కెసిఆర్

## ప్రజాసంక్షేమం లక్ష్యంగా పాలన: ఇంద్రకరణ్

నిర్మల్,మే8,(ప్రజా మంటలు) : రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం పునరంకితం అవుతామని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలన్నీ సీఎం కేసీఆర్ నెరవేర్చు తున్నారని చెప్పారు. ఈ తొమ్మిళ్ళ కాలంలో రాష్ట్రంలో అభివృద్ధికి



బాటలు వేశామని రాష్ట్ర మంత్రి అన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల దరిచేర్చామని ఆయన చెప్పారు. వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం ద్వారా 30 ఏళ్ళప్రజల ఆకాంక్షలు నెరవేరాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు, మహిళల వికాసమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ కిట్స్, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు మహిళా వికాసానికి దోహదం చేస్తాయని చెప్పారు. డిసెంబర్ నాటికి గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీరు అందిస్తామన్నారు. బీళ్లుగా మారిన వేలాది ఎకరాలను మిషన్ కాకతీయ పంట పొలాలుగా మార్చి సస్యశ్యామలం చేస్తుందని తెలిపారు. తద్వారా తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మారుస్తామని చెప్పారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

## అవినీతి వ్యవహారాలపై నిలదీస్తాం: మధుయాష్కీ

హైదరాబాద్,మే8,(ప్రజా మంటలు) : కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను ఏకం చేస్తామని కాంగ్రెస్ మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ అన్నారు. రాహుల్ ఆదేశాల మేరకు గ్రామాల్లోకి వెళ్లి ప్రతీ ఇంటిని, ప్రతీ పౌరుడుని కదిలిస్తామని ఆయన చెప్పారు. కేసీఆర్ పాలన దారిద్రపు పాలనని మధుయాష్కీ అభివర్ణించారు. తెలంగాణకు కాపలా కుక్కగా ఉంటానన్న కేసీఆర్ ఇప్పుడు అధికారాన్ని అడ్డుపెట్టుకుని దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఎంపీ కవిత భర్త పై అనేక వేల కోట్ల అవినీతి ఆరోపణలు ఉన్నాయని మధుయాష్కీ చెప్పారు. కవిత,ఆమె భర్త పేరుపై ఉన్న ఆస్తులు ఎంతని ప్రశ్నించారు. అలాగే కవిత అపార్ట్ మెంట్ నుంచి కోట్ల విలువ చేసే విల్లాలోకి ఎలా మారారని ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్ ఇందుకు నిదర్శన మని అన్నారు. ఏ వ్యాపారాలు చేయకుండా



ఇన్ని ఆస్తులు ఎలా సంపాదించారో కేసీఆర్ కూతురు కవిత చెప్పాలని డిమాండ్ చేశారు. మియాపూర్ భూ కుంభకోణం బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారని, దాని వెనకాల కేసీఆర్ అండ్ ఫ్యామిలీ ఉండొచ్చని మధుయాష్కీ ఆరోపించారు. మతం, మాంసం పేరుతో ప్రధాని మోడీ దేశాన్ని విభజిస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు ఔటర్, పేపర్ లీకేజీ అవినీతి కుంభకోణం పై కేసీఆర్ చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ కుంభకోణంపై కేటీఆఅర్ ఎందుకు నైతిక బాధ్యత వహించలేదని విమర్శించారు. ఐటీ హబ్ పేరుతో గబ్బు చేస్తున్నారని మండిపడ్డారు. ఎంతమంది తెలంగాణ యువతకు ఉద్యోగాలు వచ్చాయో కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. కేసీఆర్ పాలనలో జరుగుతున్న అవినీతి పై సీబీఐ తో విచారణ జరిపించాల్సి ఉందన్నారు.

# నేటి మిట్టమధ్యాహ్నం జీరో షాడో

## అరుదైన ఘట్టం కోసం ఎదురుచూపు

హైదరాబాద్,మే8,(ప్రజా మంటలు) : ఈ నెల 9న నగరంలో అరుదైన సంఘటన ఆవిష్కృతం కాబోతున్నది. మంగళవారం మధ్యాహ్నం 12.12 గంటల నుంచి 12:14 అంటే రెండు నిమిషాల వ్యవధిలో నీడ మాయం కానుంది. మంగళవారం సూర్యకిరణాలు నిట్టనిలువుగా పడటం వల్ల ఇలా జరుగుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనిని జీరో షాడో డేగా పిలుస్తారని తెలిపారు. ఎండలో నిటారుగా 90డిగ్రీలలో ఉంచిన వస్తువుల నీడ రెండు నిమిషాల పాటు అంటే 12.12 గంటల నుంచి 12.14 గంటల వరకు కనిపించదని బిర్లా సైన్స్ సెంటర్ టెక్నికల్ అధికారులు పేర్కొన్నారు. ఇటువంటి అరుదైన సంఘటనను నగరవాసులు తప్పకుండా అనుభూతి చెందాలని సూచించారు. సూర్యకాంతిలో ప్రతి వస్తువుకు నీడ ఉంటుంది. కానీ అదే సూర్య కాంతిలో నీడ ఉండదనే అద్భుతం వెనక అనేక కారణాలు ఉన్నాయని వివరించారు. కాగా, ఇటీవల నగరంలో కురుస్తున్న వర్షాల కారణంగా ఆ రోజు వాతావరణ పరిస్థితుల్లో తేడాలు ఏర్పడితే సూర్యుడు కనిపించకపోవడం వల్ల ఈ అద్భుతాన్ని చూసే అవకాశం ఉండదని పేర్కొన్నారు. భూమి ప్రతిరోజు తనచుట్టూ తాను తిరుగుతుంది. ఈ ఆత్మ భ్రమణానికి 24 గంటల సమయం పడుతుంది. అలా తిరగడం వల్ల సూర్యుడు తూర్పు నుంచి ఉదయించి పడమరలో అస్తమించినట్టుగా కనిపిస్తుంది. ఈ ప్రయాణంలో మధ్యాహ్నం వేళ సూర్యుడు మన తలమీదుగా వెళుతూ సూర్య కిరణాలు నిట్ట నిలువుగా 90 డిగ్రీల కోణంలో భూమి మీద పడినప్పుడు ఆ సమయంలో నిలువుగా ఉన్న వస్తువు నీడ కనిపించదు. కారణం ఆ నీడ ఆ వస్తువు మీదనే పడుతుంది. దీనిని శూన్యపు నీడ క్షణం లేదా జీరో షాడో మూవ్‌మెంట్ అని పిలుస్తారని ప్రొఫెసర్ శాంతి ప్రియ పేర్కొన్నారు. ప్రతిరోజు సూర్యుడు మధ్యాహ్నం తలమీదుగా వెళ్తున్నట్టుగా కనిపిస్తుంది. అలా అని ప్రతిరోజు జీరో షాడో ఉండదని శాస్త్రవేత్తలు అన్నారు. సూర్యుడు ప్రతి రోజు మిట్ట మధ్యాహ్నం మన తలపై మీదుగా వెళ్లడు. అలా వెళితే జీరో షాడో మూవ్‌మెంట్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుకోవాల్సిన అవసరం ఉండదని ఆయన చెప్పారు. భూమి గోళాకారంలో ఉండటం



వల్ల సూర్య కిరణాలు మధ్యాహ్నం పూట భూ మధ్య రేఖపై మాత్రమే పడుతాయి. దానికి ఉత్తరాన, దక్షిణాన నేరుగా పడవని చెప్పారు. భూమి కొన్ని సార్లు ఉత్తరముఖంగా, మరికొన్ని సార్లు దక్షిణముఖంగా ప్రయాణి స్తుంది. భూమిపై ఉన్న మనకు సూర్యుని గమనం ఉత్తరయాణంలో 6 నెలలు ఉత్తరదిశగా.. దక్షిణాయానంలో 6 నెలలు దక్షిణ దిశగా ఉంటుంది. ఈ సమయంలో భూమి వంపు సుమారు 23.5 డిగ్రీలు ఉంటుందని తెలిపారు. దీనివల్ల భూమధ్య రేఖకు అన్ని డిగ్రీల ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో సూర్యుడు మధ్యాహ్నం నేరుగా తల మీదు నుంచి వెళ్తాడని వివరించారు. ఈ ప్రాంతాన్ని ఉష్ణమండల ప్రాంతం అని పిలుస్తారని చెప్పారు. ఏడాదికి రెండుసార్లు జీరో షాడో మూవ్‌మెంట్ జరుగుతుంది. అంటే ఉత్తరయాణంలో ఒక్కసారి, దక్షిణయానంలో మరొక్కసారి ఉంటుందని పేర్కొన్నారు.

# జనావాసంపై కుప్పకూలిన మిగ్-21

## ఇద్దరు మహిళలు సహా ముగ్గురు మృతి

## గాయాలతో బయటపడ్డ పైలట్

జైపూర్,మే8,(ప్రజా మంటలు) : భారత వైమానిక దళానికి చెందిన మిగ్-21 యుద్ధ విమానం రాజస్థాన్‌లో కుప్పకూలింది. హనుమాన్ గఢ్ జిల్లాలో సోమవారం ఉదయం ప్రమాదవశాత్తు కూలింది. ఈ ఘటనలో ముగ్గురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఐఏఎఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. సూరత్‌గఢ్ నుంచి టేకాఫ్ అయిన మిగ్-21 యుద్ధ విమానం హనుమాన్‌గఢ్‌లోని డబ్లీ ప్రాంతంలో జనావాసాలపై ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పైలట్ పారాచూట్ సాయంతో సురక్షితంగా బయటపడ్డారు. అయితే, ఈ ప్రమాదంలో ముగ్గురు పౌరులు ప్రాణాలు కోల్పోగా.. మరొకరికి తీవ్రంగా గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. జనావాసాలపై విమానం పడిపోవడంతో ఇద్దరు మహిళలు మృతి చెందినట్లు సమాచారం. మరో వ్యక్తి గాయపడ్డా తరవాత మృతి చెందాడు. గాయపడ్డ పైలెట్‌ను ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. విమానం ఒక ఇంటిపై పడింది. దీని కారణంగా ఇద్దరు మహిళలు మరణించారు. అదే సమయంలో పైలట్ పారాచూట్ సాయంతో విమానం నుంచి దూకి



ప్రాణాలు కాపాడుకున్నాడు. గత జనవరిలో రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌లో రెండు ఎంఈ ఫైటర్ జెట్‌లు సుఖోయ్ -30, మిరాజ్-2000 శిక్షణ సమయంలో కూలిపోయాయి. ఓ పైలట్ ప్రాణాలు కోల్పోయాడు. మధ్యప్రదేశ్ లోని మొరెనాలో ఒక విమానం కూలిపోగా, మరొకటి రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌లో కూలిపోయింది. శిక్షణ సమయంలో కూలిపోయాయి. ఈ ప్రమాదంలో ఓ పైలట్ ప్రాణాలు కోల్పోయాడు. మధ్యప్రదేశ్‌లోని మొరెనాలో ఒక విమానం కూలిపోగా, మరొకటి రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌లో కూలిపోయింది. అదే సమయంలో, గత వారం జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో భారత ఆర్మీ హెలికాప్టర్ కూలిపోయింది. శిక్షణ సమయంలో కోస్ట్ గార్డ్ హెలికాప్టర్ క్రాష్ ల్యాండింగ్ చేయడంతో ఏప్రిల్‌లో కొచ్చిలో మరో ప్రమాదం జరిగింది. గతేడాది అక్టోబర్‌లో అరుణాచల్ ప్రదేశ్‌లో ఆర్మీ హెలికాప్టర్ కూలిపోయిన రెండు ఘటనలు వెలుగులోకి వచ్చాయి. అక్టోబర్ 5, 2022న, అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ ప్రాంతానికి సమీపంలో చీతా హెలికాప్టర్ కూలిపోయి, భారత ఆర్మీ పైలట్ మరణించాడు. కొన్ని రోజుల తరువాత, అక్టోబర్ 21 న, భారత సైన్యానికి చెందిన ఏవియేషన్ అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ ప్రమాదంలో ఐదుగురు రక్షణ సిబ్బంది మరణించారు. ఇది టూటింగ్‌కు 25 కిలోమీటర్ల దూరంలోని సియాంగ్ గ్రామ సమీపంలో కూలిపోయింది.

# ధాన్యం కొనుగోళ్లపై ఆందోళనలు

## ప్రభుత్వ తీరుకు నిరసనగా రాస్తారోకోలు

హైదరాబాద్,మే8,(ప్రజా మంటలు) : ధాన్యం కొనుగోళ్లపై ఆందోళనలు సాగుతున్నాయి. ధాన్యం కొనుగోలు, ఎగుమతుల్లో జాప్యాన్ని నిరసిస్తూ రైతులు రోడ్డెక్కారు. సకాలంలో ధాన్యం కాంటా వేసి మిల్లుకు తరలించక పోవడంతో కురిసిన వర్షంతో తడిసిన ధాన్యం నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీస్తున్నారు. ఖమ్మం జిల్లాలో రైతులు ఆందోళనకు దిగారు. దమ్మాయిగూడెంలో ధాన్యం కొనుగోలు చేయటం లేదని రోడ్లపై నిరసన చేపట్టారు. ఐకేపీ సెంటర్లలో ధాన్యం కొనుగోళ్లు చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే అకాల వర్షాలతో నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాస్తారోకోతో భారీగా ట్రాఫిక్ జాం అయింది. అటు సూర్యాపేట-జనగాం రహదారిపైనా బాలెంల ఐకేపీ సెంటర్ వద్ద రైతులు ధర్నా చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గత వారం పది రోజులు గా వడ్లు కొనుగోలు జరపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు వడ్లు తడిచి మొలకెత్తు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ÷ాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు చెప్పినా పట్టించు కోవడం లేదని వాపోయారు. ఆర్డీవో, ఎంఆర్ఓ ఇతర అధికారులు వచ్చి ధాన్యాన్ని చూసి వెళ్తున్నారే తప్ప.. కొనుగోళ్లు జరిపేలా చర్యలు తీసుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కర్షకులు కోరుతున్నారు. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలులో రైతులు రాస్తారోకో చేశారు. ప్రభుత్వ ప్రకటనలకు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లకు పొంతనే లేదంటూ విమర్శించారు. రోజుల తరబడి ధాన్యం కాంటా వేయకపోవడంతో అకాల వర్షాలకు 2వేల బస్తాల ధాన్యం తడిసిపోగా కొన్ని రాశుల్లో ధాన్యం మొలకెత్తిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా ఒక్కపోస ధాన్యమంటూ బస్తాకు కిలోల కోత పెడతామని, అందుకు అంగీకరిస్తేనే దిగుమతి చేసుకుంటామంటూ మిల్లర్లు కొర్రీలు పెడుతున్నారని, దిగుమతి ఆలస్యంతో వెయిటింగ్ చార్జీలు చెల్లించాలని మరోవైపు లారీ యజమానులు చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు లారీ అసోసియేషన్ వారితో మాట్లాడి లారీలను రప్పించడంతో రైతులు శాంతించారు.



# తొమ్మిదేండ్లుగా ఒక్క గ్రూప్-1 ఉద్యోగం ఏదీ..?

## నిరుద్యోగులను మోసం చేసిన కెసిఆర్

## మండిపడ్డ షర్మిల

హైదరాబాద్,మే8,(ప్రజా మంటలు) : మంత్రి కేటీఆర్‌కు వైఎస్‌ఆర్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల ట్విట్టర్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. గ్రూప్-1 పరీక్షలు రాయొద్దని, ప్రత్యేక తెలంగాణలో రాసుకుందామని యువతను పెడదోవ పట్టించిన దుర్మార్గుడు కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. తొమ్మిదేండ్లుగా ఒక్క గ్రూప్-1 ఉద్యోగాలు ఇవ్వడం చేతకాని దద్దమ్మ కాదా అని నిలదీశారు. కొలువులు ఇవ్వకుండా వందలాది మంది నిరుద్యోగుల ఉసురుతీసిన ఘనత కేసీఆర్‌ది కాదా? ఆత్మహత్య చేసుకున్న ఒక్క కుటుంబాన్నైనా పరామర్శించారా? ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి అని యువతను వంచించింది కేసీఆర్ కాదా? బిస్వాల్ కమిటీ లక్షా 91వేల ఖాళీలు ఉన్నాయన్నది వాస్తవం కాదా? దేశంలో ఎంప్లాయ్‌మెంట్ పాలసీ తీసుకురావాలంటున్న చిన్నదొర కేటీఆర్, రాష్ట్రంలో జాబ్ క్యాలెండర్ ఎందుకు విడుదల చేయడం లేదో చెప్పండి. టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రాలకు డిజిటల్ సెక్యూరిటీ కల్పించకపోవడం ఐటీ మంత్రిగా మీ వైఫల్యం కాదా? యువతను బలిపశువులను చేసింది కేసీఆర్ ఐతే..అదే యువత ఉద్యోగ ఆకాంక్షలను పాతరేసింది కేటీఆర్. మీకు సిగ్గుంటే ముక్కునేలకు రాసి,యువతకు క్షమాపణ చెప్పి, లక్షా 91వేల ఖాళీలకు నోటిఫికేషన్లు ఇచ్చి, నిరుద్యోగ భృతి అమలు చేయండని షర్మిల ట్వీట్ చేశారు.

# కర్నాటకలో రాహుల్ వినూత్న ప్రచారం

## అందరికన్నా భిన్నంగా ప్రరంలో దూకుడు

## ప్రజలతో నేరుగా కలుస్తూ ప్రత్యేక ఆకర్శణ

బెంగళూరు,మే8,(ప్రజా మంటలు) : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఓటర్లను ఆకట్టుకునేందుకు గల్లీ నుంచి ఢిల్లీ లీడర్ల వరకూ హోరాహోరీ ప్రచారం సాగించారు. బీజేపీ నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా, అసోం సీఎం





హిమంత బిస్వా శర్మ, యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు భారీ ర్యాలీలు, మెగా రోడ్‌షోలతో ఊదరగొట్టగా, ఎన్నికల ప్రచారానికి చివరిరోజైన సోమవారంనాడు కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ వినూత్న శైలిలో కర్ణాటకలో ప్రచారం సాగించారు. సామాన్య ప్రజానీకంలో సామాన్యుడిగా మమేకమయ్యారు. బీఎంటీసీ బస్సులో ప్రయాణించారు. మహిళా ప్రయాణికులతో నేరుగా మాట్లాడి కర్ణాటకపై ప్రజలకున్న విజన్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్కూటర్‌పై వెళుతూ ప్రజలను కలిశారు. కన్నింగ్హామ్ రోడ్డులోని 'కేఫ్ కాఫీ డే' షాపులో రాహుల్ ఒక కప్పు తేనీరు సేవించారు. అనంతరం బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (బీఎంటీసీ) బస్సు స్టాప్‌కు దగ్గర్లో పలువురు కాలేజీ విద్యార్థులు, మహిళా ఉద్యోగినులతో సంభాషించారు. ఆ వెంటనే బీఎంటీసీ బస్సులో ప్రయాణించారు. పలువురు ప్రయాణికులు రాహుల్‌తో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపించారు. ఆదివారం సైతం రాహుల్ పలువురు అంసంఘటిత రంగాలకు చెందిన డాంజో, స్విగ్గీ, జొమోటో, బ్లికింట్, ఎయిర్‌లైన్స్ హోటల్ డెలివరీ వర్కర్లను కలుసుకుని వారితో ముఖాముఖీ సాగించారు. డెలివరీ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానానికి అనుగుణంగా పలువురు డెలివరీ బాయ్స్‌తో రాహుల్ ముచ్చటించారు. వారి జీవన పరిస్థితులు, ఎదుర్కొంటున్న ఇబ్బందులు, చుక్కలనంటుతున్న ధరలు వంటి అంశాలపై అడిగి తెలుసుకున్నారు. డెలివరీ బాయ్‌తో కలిసి స్కూటీలో ప్రయాణం సాగించారు.

గతంలో కూడా రాహుల్ గాంధీ జనంలోకి వెళ్లి వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్న సందర్భాలు ఉన్నాయి. 'భారత్ జోడో యాత్ర' ద్వారా మరింతగా జనంలోకి వెళ్లారు. రాహుల్ గాంధీ 2021 మర్చి 2న తమిళనాడులోని పాఠశాల విద్యార్థులను కలుసుకుని, వారితో కలిసి పుష్ అప్స్ చేశారు. ఫిబ్రవరి 24న కొల్లాంలో పర్యటిస్తూ స్థానిక మత్స్యకారులను కలుసుకున్నారు. వారి జీవితాలను అర్థం చేసుకునే క్రమంలో వారితో కలిసి చేపల వల విసురుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పడవలో ప్రయాణిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. 2022 సెప్టెంబర్ 19న కేరళలోని పున్నమడ లేక్‌లో జరిగిన స్నేక్ బోట్ రేస్ ఎగ్జిబిషన్‌లో పాల్గొని, బోట్ రేస్‌లో పాల్గొన్నారు. 2022 అక్టోబర్ 21న ఆంధ్రప్రదేశ్ నుంచి కర్ణాటకలో అడుగుపెడుతూ ఒక పిల్లవాడిని భుజాలపై ఎత్తుకుని స్వీట్లు అందిస్తూ ఉల్లాసంగా ముందుకు సాగారు.

## గొల్లపల్లిలో అష్టోత్తర శతకలశ మహా కుంభాభిషేక మండల పూజ కార్యక్రమం

**గొల్లపల్లి మే 08 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలోని" శ్రీ పంచయతన ఆంజనేయ స్వామి" వారి ఆలయంలో అష్టోత్తర శత కలశ మహా కుంభ అభిషేక



మండల పూజ మహోత్సవం, హెూమం వేద పండితులు రాజశేఖర్ రావు, తిరునహరి సత్యనారాయణ ఆచార్యులు, తిరునహరి లక్ష్మీనారాయణ ఆచార్యులచే దాదాపు మూడు రోజులపాటు పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని స్వామివారి అష్టోత్తర శతకలిశ మహా కుంభ అభిషేక కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కళావేదిక బాధ్యులకు నియామక పత్రాలు అందజేత

**జనగామ మే 08 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కు చెందిన ముగ్గురికి శ్రీశ్రీ కళావేదిక బాధ్యులకు నియామక పత్రాలు సోమవారం అందజేత. ప్రపంచంలోనే అతిపెద్ద సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థగా ఐఎస్ఓ గుర్తింపు




పొందిన శ్రీ శ్రీ కళా వేదిక ప్లినరీ సమావేశం విజయవాడలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో "అక్షరాలోచన అనే శీర్షిక కార్యక్రమం" ను నిర్వహించారు. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు హాజరయ్యారు భావితరాల సాహితి వారసత్వమే లక్ష్యంగా పనిచేస్తుందని, తెలుగు భాష ఖ్యాతిని ప్రపంచం వ్యాప్తంగా విస్తరించాలని సూచించారు. వివిధ స్థాయి ల ప్రతినిధులకు నియామక పత్రాలు అందించారు. దీంట్లో జనగామ జిల్లా వాసి రాష్ట్ర కార్యదర్శిగా లగిశెట్టి ప్రభాకర్, శివనాథ్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శ గా, పొట్టబత్తిని భాస్కర్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియామక పత్రాలు అందుకున్నారు.



బల్ల శకుంతల జ్ఞాపకార్థం భర్త బాల్ల నర్సింహులు కొడుకు వసుంధర డ్రెస్సెస్ యజమాని బల్ల మోహన్ పావని జనగామ పట్టణం లోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో మహా అన్నదానం. పాల్గొన్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ బీమ్ రాజ్, అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి బింగి నరసింహులు, వెంగళ వరుణ్.

## నేడే ఇంటర్ ఫలితాలు

**హైదారాబాద్ మే 08 (ప్రజామంటలు):** ఈ నెల 9వ తేదీన మంగళవారం ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదలయ్యే అవకాశం ఉంది. మంగళవారం ఉదయం 11:00 గంటలకు నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డులో ఫలితాలను విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఎగ్జామ్స్ మార్చి 15వ తేదీ నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు ఐదు లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ఫలితాల కోసం ntnews.com, tsbie.cgg.gov.in అనే వెబ్‌సైట్లను లాగిన్ అవొచ్చు.

# కేంద్రాన్ని నిలదీసే బాధ్యత మీకు లేదా జీవన్ రెడ్డి గారు!?

- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

**జగిత్యాల మే 08 (ప్రజామంటలు):** అన్ని తెలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జీవన్ రెడ్డి అనుసరిస్తున్న ద్వంద వైఖరిని విడిచిపెట్టాలని రాజకీయ లబ్ధికోసం ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..... ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుసరిస్తున్న రాజకీయం చూస్తుంటే విడ్డురంగా ఉందని ప్రజలకు వాస్తవాలను చెప్పడం మానేసి రాజకీయ లబ్ధికోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆరోపించారు. సర్పంచ్ లకు అనేక కష్టాలను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తోందని జీవన్ అన్నారని సంజయ్ పేర్కొన్నారు. అన్ని తెలిసిన జీవన్ రెడ్డి కేంద్రం నుంచి రావాల్సిన నిధుల జాప్యంతోనే ఈ సమస్య అని తెలిసినా ఏనాడు కేంద్రాన్ని కానీ ఎంపీ అర్వింద్ ను నిలదీసిన దాఖలాలు లేవన్నారు. కేవలం కేసీఆర్ టార్గెట్ గానే జీవన్ రాజకీయాలు చేస్తాడని గత పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీజేపీతో కుమ్మక్కైన సంగతి ప్రజలందరికీ తెలుసన్నారు. బీజేపీతో మూలాఖత్ అయ్యి బీఆర్ ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడమే జీవన్ రెడ్డి పనిగా పెట్టుకొన్నడన్నారు. తెలంగాణ ప్రజల ఓట్లు కావాలి కానీ తెలంగాణ ప్రజలకు కేంద్రం నుంచి న్యాయంగా రావాల్సిన వాటిపై జీవన్ రెడ్డికి పట్టింపులేదన్నారు. విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన వాటిపై ఏనాడు జీవన్ మాట్లాడారని ఎమ్మెల్యే సంజయ్ అన్నారు. గిరిజన యూనివర్సిటీ, నవోదయ విద్యాలయం, ఎన్టీపీసి నుంచి రాష్ట్రానికి రావాల్సిన 4 వేల మెగావాట్ల విద్యుత్ వంటి ఎన్నో విషయాలు ఉన్నా ఏనాడు జీవన్ రెడ్డి కేంద్రాన్ని నిలదీయడం లేదన్నారు. కేవలం రాజకీయ లబ్ధికోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రజలను రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తున్నాడని ఈ పద్ధతి మానుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సూచించారు. తెలంగాణ ప్రభుత్వంలోనే పల్లెలకు మహర్దశ పట్టిందని పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కింద అభివృద్ధి కోసం అత్యధిక నిధుల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ప్రతి గ్రామానికి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్, పారిశుధ్య కార్మికులకు మంచి వేతనాలు, శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేశామన్నారు. మీ కాంగ్రెస్ హయాంలో ఒక ట్రాన్స్ ఫార్మర్, నాలుగు స్తంభాలు కావాలంటే




ఆఫీసుల చుట్టూ చెప్పులరిగెల తిరిగినా అందేవి కావని ఎమ్మెల్యే అన్నారు. నేడు వందల సంఖ్యలో ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ స్తంబాలను ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే చెప్పారు. గ్రామ గ్రామాన పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, వైకుంఠ దామాలు ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే అన్నారు. గ్రామానికో నర్సరీని ఏర్పాటుచేయగా గ్రామాలన్ని నందనవనాలుగా మారాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. నిరంతర విద్యుత్ ను ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పీక్ అవర్లో కరెంట్ వినియోగం పెరగడంతో 20 రూపాయలకు ఒక యూనిట్ కొనుగోలు చేసి నాణ్యమైన విద్యుత్ ను ప్రజలకు అందించామని ఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్రంలో 46 వేల చెరువులను అభివృద్ధి చేసిన ఘనత మాదని 60 ఏండ్ల మీ కాంగ్రెస్ పాలనలో నిర్మించిన వాటర్ ట్యాంక్ లకు తొమ్మిది రేట్ల ట్యాంకులను నిర్మించామని ఎమ్మెల్యే సంజయ్ చెప్పారు. గత పార్లమెంట్ ఎన్నికల్లోనే జీవన్ రెడ్డి బీజేపీతో కలిసి పనిచేసిన ముచ్చట ప్రజలందరికీ తెలుసని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని జీవన్ రెడ్డి దమ్మిగా మార్చడం ఖాయమని ఎమ్మెల్యే సంజయ్ అంన్నారు. సోషల్ మీడియా పుణ్యమా అని నిజం గడప దాటక ముందే అబద్ధం ప్రపంచాన్ని చుట్టి వస్తోందని ఇటీవలే నాపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేశారని ఇది వారి విజ్ఞతకే వదిలేశానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని రైతులకు నీళ్లివ్వకుండా, విద్యుత్ ఇవ్వకుండా, పెట్టుబడి సాయం ఇవ్వకుంటే ఇంత పెద్ద మొత్తంలో దిగుబడి వచ్చేదా అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రశ్నించారు. కేసీఆర్ తీసుకొన్న నిర్ణయాలతోనే తెలంగాణలో ధరలు అదుపులో ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు. కాళేశ్వరం నుంచి ఒక్క ఎకరానికి నీరందడం లేదంటూ జీవన్ చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అన్నీతెలిసిన సీనియర్ రాజకీయ నాయకులైన జీవన్ రెడ్డి ప్రజలకు నిజాలను చెప్పడం అలవాటు చేసుకోవాలని అసత్య ప్రచారాలు, విమర్శలు చేయడం మానుకోవాలని, ద్వంద వైఖరిని విధాలని ఎమ్మెల్యే కోరారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన వాటిపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన బాధ్యత జీవన్ రెడ్డికి ఉందన్నారు. నూకలు ఎగుమతి లేక పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈ విషయంపై కేంద్రాన్ని జీవన్ రెడ్డి ఎందుకు నిలదీయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అన్నారు. సర్పంచులకు రావాల్సిన బిల్లుల చెల్లింపులు జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, సర్పంచుల ఫోరం చెరుకు జాన్, గంగాధర్, పాక్స్ ఛైర్మెన్ లు మహిపాల్ రెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, సందీప్ రావు, సర్పంచులు దామోదర్, మహేశ్వర రావు, తిరుపతి, రాజేశ్వర రెడ్డి, నాయకులు నాదెం శంకర్, ఎల్ల రాజన్న, అంజన్న, రౌతు గంగాధర్ తోపాటు పలువురు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**జనగామ మే 08 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో సోమవారం స్టేషన్ ఘన్‌పూర్ మండలం నమిలిగొండ గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....



అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తున్నట్లు రైతులు ఎలాంటి భయాందోళన అవసరం లేదని ఆయన సూచించారు ధాన్యాన్ని కొనుగోలు చేయుటలో ఏదైనా ఇబ్బంది ఉంటే కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లకు సమాచారం అందించాల్సిందిగా రైతులను కోరారు జిల్లాలో కొన్ని కొన్ని ప్రాంతాలలో అధిక ధాన్యం వచ్చే చోట్ల కాంటలను పెంచుకోవాలని తెలిపారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన వెంటనే తరలించాలని తరలించే క్రమంలో వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు అనంతరం స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న కొనుగోళ్ల పై సంబంధిత అధికారులతో రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు ధాన్యం కొనుగోలు కేంద్రాలు మొక్కల కొనుగోలు కేంద్రాలలో కేటాయించిన సిబ్బంది క్రమం తప్పకుండా వారి విధులను నిర్వహించాలని సూచించారు ఇళ్ల స్థలాల ప్రతిపాదిత స్థలాన్ని సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్డీవో కృష్ణవేణి, డిఆర్డిఓ రామిరెడ్డి, డిసిఓ కిరణ్ కుమార్, డిసిఎస్ఓ రోజా రాణి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, స్థానిక తహసిల్దార్ ఫుల్ సింగ్ పాల్గొన్నారు.

## సామాజిక న్యాయాన్ని విస్మరించిన మాయావతి

- ఎన్నికల్లో బీఎస్పీ కి బుద్ధి చెబుతాం
- మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నేతల విమర్శ

**సికింద్రాబాద్ మే 08 (ప్రజామంటలు):** సామాజిక న్యాయానికి బీఎస్పీ అధినేత్రి మాయావతి విలువ ఇవ్వరని, బీఎస్పీ పార్టీలో కాన్షీరామ్ మేమెంతో%-- %మాకంతా అనే స్పూర్తి ప్రస్తుతం బీఎస్పీలో లేదన్న విషయం ఆదివారం నాటి హైదరాబాద్ సభతో రుజువైందని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎం.ఎస్.ఎఫ్) జాతీయ ప్రెసిడెంట్ సీహెచ్. సోమశేఖర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన పార్శీగుట్టలోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.... ఎస్సీ వర్గీకరణకు సభ ముఖంగా మద్దతివ్వకుండా, కనీసం ఆ ఊసే ఎత్తని బీఎస్పీ నేతలకు తెలంగాణలో మాదిగలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు బీఎస్పీ మద్దతిస్తే ఆ పార్టీతో కలసి నడుస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ బహిరంగ లేఖ రాశారని, కాని మాయావతి స్పందించకపోవడం దారుణమన్నారు. గత 29 ఏండ్లుగా సుదీర్ఘంగా కొనసాగుతున్న సామాజిక న్యాయ డిమాండ్ కు మాయావతి వ్యతిరేకమనే విషయం తేట తెల్లమైందన్నారు. మాదిగలను విస్మరించారంటే ఉత్తరాదిలో చమార్ అనే కులానికి ఉన్న ఆధిపత్యానికే మాయావతి పరిమిత



మయ్యారని విమర్శించారు. ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ భూషపాక గణేశ్, ఎం.ఎస్.పీ. నేతలు నరసింహా, డప్పు మల్లికార్జున్, మహేశ్, గజ్జల రాజశేఖర్, శివ, కండెరాం, అజయ్, అర్జున్ సింగ్, దుర్గాబాయి పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు జరిపిన హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**హుస్నాబాద్ మే 08 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు హుస్నాబాద్ లో కాంగ్రెస్ పార్టీ పక్షాన ఘనంగా నిర్వహించడం జరిగినది ఇట్టి జన్మదిన వేడుకలకు సల్ల ప్యాకెట్ల పంపిణీ చేయడం జరిగినది ఇట్టి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టిపిసిసి మెంబర్ లింగమూర్తి మాట్లాడుతూఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపీల ఫోరం కన్వీనర్ గా పనిచేసి తెలంగాణ కోసం లోక్సభలో అధికార పక్షంలో ఉండి తెలంగాణ పేకార్డులు పట్టుకొని తెలంగాణ కోసం పోరాటం చేసిన నాయకుడు పొన్నం ప్రభాకర్ అని అన్నారు అలాగే హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ.... లక్ష ఎకరాలకు నీళ్లు ఇస్తామని మాట్లాడిన కేటీఆర్ మీరు కట్టుకున్న కొండ పోచమ్మ మల్లన్న సాగర్ ప్రాజెక్టులతో ఇక్కడున్న గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి నీళ్ళు వదలాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్స్ వల్లపు రాజు, భూక్య సరోజన, హుస్నాబాద్ మాజీ ఎంపీటీసీ ఎండీ హసన్, సింగల్ వైస్



చైర్మన్ ఐలయ్య, డైరెక్టర్లు కల్లబెల్లి కావ్య వెంకటస్వామి, మాజీ వార్డ్ మెంబర్ పచ్చిమట్ల రాధక్క, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సరూర్ నగర్ యువ సంఘర్షణ సభకు తరలిన కాంగ్రెస్ నేతలు

**మెట్ పల్లి మే 08 (ప్రజామంటలు):** హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన యువ సంఘర్షణ యూత్ డిక్లరేషన్ సభకు మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా కోరుట్ల



మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోగ్రాభి, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏ.ఆర్. అక్బర్, నాయకులు వాసిక్ అస్గర్ లు ప్రత్యేక వాహనంలో తరలివెళ్లారు. వారు మాట్లాడుతూ.... రాష్ట్ర రాజధానిలో జరిగే కాంగ్రెస్ పార్టీ యువ సంఘర్షణ సభకు ఆల్ ఇండియా కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ హాజరవుతున్నారని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యార్థులకు నిరుద్యోగులకు చేస్తున్న అన్యాయాన్ని వివరించనున్నారని. విద్యార్థులకు నిరుద్యోగులకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మీకు తోడుగా మీలో ఒకడిగా "మన ఇంటికే మన సంజయ్"

**కోరుట్ల టౌన్ మే 08 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణం లోని అర్బన్ హౌసింగ్ కాలానీలో బీ. ఆర్.ఎస్. రాష్ట్ర నాయకులు డా. కల్వకుంట్ల సంజయ్ పాద యాత్ర చేస్తూ కాలానీలో ఇల్లు ఇల్లు తిరుగుతూ ఒక రాజకీయ నాయకుడిలా కాకుండా ప్రజల ఆత్మీయ బంధువులా ఒక్కొక్కరి సమస్యలు తెలుసుకుంటూ ముందుకు





సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అర్బన్ కాలానీలో మీరు ఎప్పుడైనా నన్ను సంప్రదించ వచ్చని నేను మీలో ఒకడిగా ఉంటానని మీ కుటుంబ సభ్యుడిగా నన్ను చూస్తూ మీ బిడ్డగా ఆశీర్వదించాలని వార్డ్ ప్రజలను కోరారు. వార్డ్ ప్రజలు చెప్పిన సమస్యలను చాలా ఓపికగా విని వాటిని తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ కోరట్ల పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, వార్డ్ కౌన్సిలర్ పుప్పాల ప్రభాకర్, ఏలిశెట్టి భూమారెడ్డి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లా సుందర్ రాంరెడ్డి పుట్టినరోజు, అన్నదానం

**జనగామ మే 08 (ప్రజామంటలు):** బీఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో రైల్వే స్టేషన్ ఆవరణలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం. సుందర్ రాంరెడ్డి



కూతుర్లు, పల్లా సాయి తన్విక, మంతెన మణి, వంగ భీమ రాజు, దేవరుప్పుల మండల వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు గడ్డం రాజు, బీఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచర్ల బాబు, మండల యూత్ ఉపాధ్యక్షులు జోగు సోమరాజు, రాపాక రోషాలు మేడ బద్రి, నల్ల మహేందర్, మేడ రాందయాకర్, మాచర్ల హరిబాబు, నల్ల ప్రణయ్ కుమార్, చింత నరేష్, అమ్మ ఫౌండేషన్ టీం బింగి నరసింహులు, కొత్తపల్లి సుధాకర్ ప్రకాష్ పాల్గొన్నారు.

## తెలంగాణా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ఆధ్వర్యంలో మంత్రి గంగుల కమలాకర్ పుట్టినరోజు వేడుకలు

**చిగురుమామిడి మే 08 (ప్రజామంటలు):** జిల్లా నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఉదయ్ నగర్ వవిలాలపల్లి నందు మన ప్రియతమ నాయకుడు మనకు అత్యంత ఆప్తుడు బీసీ సంక్షేమ , పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్




పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరిపినారు. కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎర్రబొజ్జ నర్సాయ్య నాయీ జిల్లా అధ్యక్షుడు నీలం మొండయ్య నాయీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల జయరాం, నాయీ నగర అధ్యక్షుడు అవుదుర్తి లక్ష్మణ్, లక్ష్మణ్ కుమార్ నాయీ, నాగర అధ్యక్షుడు జంపాల సంపత్ నాయీ, నగర ప్రధాన కార్యదర్శి కంది వెంకటేష్ నాయీ, జిల్లా ఉపాధ్యక్షులు నాగవెల్లి రాజేష్, నాయీ నగర ఉపాధ్యక్షులు గడ్డం వెంకటేష్, సమ్మెట శ్రీనివాస్, కొండూరు అంబదాసు, జనగామ రాజయ్య, సూరంపల్లి సంజీవ్, జనగామ వెంకటేష్, జిల్లా కార్యదర్శి సోన్నాయిల స్వామి, జిల్లా సలహాదారు ఘర్షకుర్తి బుచ్చయ్య, గడ్డం శ్రీనివాస్, సమ్మెట శ్రీనివాస్, మండల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సౌకర్యం కల్పించండి

**ప్రజావాణిలో గణేష్ నగర్ రెసిడెంట్స్ సభ్యుల వినతి**

**జగిత్యాల మే 08 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని 8 వార్డు గణేష్ నగర్ లో తాగునీటి సదుపాయం కల్పించాలని ఆ రెసిడెంట్స్ సభ్యులు



ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లత కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. సోమవారం గణేష్ నగర్ రెసిడెంట్స్ సంక్షేమ మండలి అధ్యక్ష, కార్యదర్శులు నాగిరెడ్డి మధుసూదన్, పోచంపల్లి కొమురయ్య సారథ్యంలో సభ్యులు ప్రజావాణికి వెళ్లి తమ కాలనిలో నీటి సదుపాయం లేదని దీంతో తాగునీటికి ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ఇప్పటివరకు బోర్ల నీటిని తాగుతూ వివిధ రుగ్మతలకు గురవుతున్నామన్నారు. సత్వరమే స్పందించి మిషన్ భగీరథ పథకం కింద కాలనీలోని ప్రతి ఇంటికి తాగునీటి సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకొవాలని గణేష్ నగర్ రెసిడెంట్స్ సంక్షేమ మండలి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆ అసోసియేషన్ కోశాధికారి నాగన్నగారి మహేశ్వర్ రెడ్డి, కమటాల రవీందర్, మోటూరి శ్రీనివాస్, పాము సత్యం, సంతోష్ రెడ్డి, రాజేందర్, రామకృష్ణ, బీమయ్య, అంజిత్ రావుతోపాటు పలువురు ఉన్నారు.



హైదరాబాద్ సరూర్ నగర్ గ్రౌండ్ లో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే యువ సంఘర్షణ సభకు మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామ నియోజకవర్గ వ్యాప్తంగా తరలి వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు.

# ఇథనాల్ ప్రాజెక్టుతో నష్టముంటే ఎక్కడైనా చర్చకు రెఢీ

● డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి

**జగిత్యాల మే 08 (ప్రజామంటలు):** ఇథనాల్ ప్రాజెక్టు తో ఎలాంటి నష్టం లేదని ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు తమ రాజకీయ లబ్ధికోసం ప్రజలను రెచ్చగోడుతున్నారని, ఇథనాల్ ప్రాజెక్టుతో నష్టముంటే ఆధారాలతో రావాలని ఎక్కడైనా చర్చకు సిద్ధమని డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. సోమవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.... పర్యావరణానికి ఎటువంటి హాని కలిగించని ఇతనాల్ ప్రాజెక్టు పూర్తి బయో ఇతనాల్ ప్రాజెక్టు అని అన్నారు. కోటిమంది రైతుల భాగస్వామ్యంతో నడిచే క్రిబ్ కో కంపెనీలో పదివేల సహకార సంఘాలు కలుపుకొని పనిచేస్తున్నదని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఇథనాల్ ప్రాజెక్టు ఏర్పాటుతో రైతులకు మేలు తప్ప ఎటువంటి నష్టం లేదని కానీ ప్రతిపక్ష పార్టీల నేతలు లేనిపోనివి చెప్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇథనాల్ ప్రాజెక్టు తేవడంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ కృషి వెలకట్టలేనిదని శ్రీకాంత్ రెడ్డి కొనియాడారు. ప్రాజెక్టు రావడం నచ్చని బిజెపి, కాంగ్రెస్ నేతలు ప్రజలను రెచ్చగొట్టి ప్రాజెక్టును అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తిగా ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్నారని దీనితో ఎవరికి ఎలాంటి నష్టం లేదన్నారు. దేశంలో మూడు ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఇందులో గుజరాత్ లో ఒకటి ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు కృష్ణపట్నం, మూడవది ధర్మపురి నియోజకవర్గంలోనని చెప్పారు. కేంద్రమే పెట్రోల్ లో 10 శాతం ఇథనాల్ కలపాలని సూచిస్తోందని ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని శ్రీకాంత్ రెడ్డి చెప్పారు. అలాగే రైతుల పంట దిగుబడులను మద్దతు ధరకు కొనుగోలు చేయవచ్చని, తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తారని చెప్పారు. అనంతరం ఫ్యాక్స్ చైర్మన్ ల ఫోరమ్ అద్యక్షులు రాజసుమన్ రావు మాట్లాడుతూ తెలిసి తెలియకుండా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్న తీరు చూస్తుంటే నవొస్తుందన్నారు. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తన చిల్లర రాజకీయాలు తెరలేపాడని సీనియర్ కాంగ్రెస్




నాయకులు జీవన్ రెడ్డి కూడా రాజకీయ లబ్ధికోసం అసత్య ప్రచారాలకు తెరలేపాడన్నారు. ప్రాజెక్టు నిర్మాణంతో నీరు, వాయు కలుషితమైతదని రోగాలు వస్తాయని ప్రజలకు లేనిపోనివి చెప్పి రెచ్చగొట్టడం సరికాదన్నారు. ప్రాజెక్టులు రావాలని కోరుకోవాల్సిన ప్రతిపక్ష నేతలు వచ్చిన ప్రాజెక్టు ను వేరే చోటకు తరలించాలని జీవన్ రెడ్డి మాట్లాడడం తగదన్నారు. నిజాలను ప్రజలకు చెప్పాలే అసత్యాలు ప్రజలకు చెప్పి ప్రజలకు నష్టం కలిగించొద్దన్నారు. పాశిగం పూర్తిగా ఎస్సి గ్రామమని ఇక్కడ పరిశ్రమ పెడితే ఎంతో లాభమని భావించిన మంత్రి ఈశ్వర్ పూర్తి ప్రభుత్వ భూమిలో గుట్టలలో ప్రాజెక్టు నిర్మాణం కోసం స్థలం ఎంపిక చేశారన్నారు. ఈ స్థల పరిశీలన కోసం వచ్చిన సంస్థ బోర్డ్ సభ్యుల్లో పొన్నం ప్రభాకర్ ఒకరని రాజా సుమన్ రావు చెప్పారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాజకీయం సమాప్తం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి ఈశ్వర్ కు మంచి పేరు వస్తుందనే దురుద్దేశంతోనే కాంగ్రెస్ నాయకుల కుట్రలన్నారు. ధాన్యం కొనుగోళ్లు ఎప్పటికప్పుడు జరిగేలా చేస్తుంటే దానిమీద విమర్శలు చేయడం సరికాదన్నారు. ఇతనాల్ ప్రాజెక్టు నుంచి చుక్క నీరు బయటకు రాకుండా బాబిలింగ్ చేస్తారని, ఇది కెమికల్ ఫ్యాక్టరీ కాదని రాజ సుమన్ రావు చెప్పారు. ప్రాజెక్టు వల్ల ప్రజలకు లాభాలను చెప్పడానికి మేము నష్టాలను చెప్పడానికి కాంగ్రెస్ నాయకులు అడ్లూరి, జీవన్ రెడ్డిలు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. చర్చకు ఎక్కడికైనా రావడానికి సిద్ధమేనని తోకముడిస్తే ఊరుకోమని హెచ్చరించారు. ప్రతిపక్షాల నేతల డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే ప్రజాక్షేత్రంలో భంగపాటు తప్పదని రాజ సుమన్ రావు హెచ్చరించారు. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దొంగ లెక్కలు ప్రజలకు తెలిసిపోయాయని ప్రజలను రెచ్చగొట్టే పనులు మానుకోవాలని లేకుంటే తగిన గుణపాఠం చెప్తామని రాజ సుమన్ రావు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఫ్యాక్స్ ఛైర్మన్ లు మహిపాల్ రెడ్డి, సౌల్ల నరేష్, గందే వెంకట మాధవరావు, మంత్రి వేణు, ఏనుగు మల్లారెడ్డి తోపాటు బోయినపల్లి మధు సూధన్ రావు ఉన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె

● జువ్వాడి కృష్ణ రావు సంఘీభావం

**ధర్మపురి మే 08 (ప్రజామంటలు):** ధర్మపురి పట్టణంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణ రావు



సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణ రావు మాట్లాడుతూ.... గ్రామాలలో అభివృద్ధి జరిగిందంటే అది పంచాయతీ కార్యదర్శుల సహకారం వల్లనే అని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు చేసిన పనుల వలన రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డులు వచ్చాయి కానీ జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు జరగావలసిన న్యాయం జరగలేదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 2018 లో జీవో విడుదల చేసి కార్యదర్శులు మూడేళ్ల పాటు పనిచేస్తే రెగ్యులేషన్ చేస్తామని చెప్పి మరలా ఒక సంవత్సరం దానిని పొడిగించిన కూడా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఒక్క మాట మాట్లాడకుండా నాలుగు సంవత్సరాలు పూర్తి చేశారని అన్నారు. అయినా కూడా ముఖ్యమంత్రి జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులేషన్ చేయకపోవడం మరియు మూడు నెలల నుండి వారికి జీతభత్యాలు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని అన్నారు. పల్లె ప్రగతి పథకానికి దేశ స్థాయిలో అవార్డులు వచ్చాయంటే అది పంచాయతీ కార్యదర్శులు పనితనమె అని జువ్వాడి కృష్ణారావు కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులేషన్ చేసి మీ యొక్క సేవలను ఇంకా వినియోగించుకుంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు అన్నారు.

# తలసేమియాపై ప్రజల్లో మరింత అవేర్నస్ అవసరం

● గాంధీ హాస్పిటల్ లో ప్రపంచ తలసేమియా దినోత్సవం

**సికింద్రాబాద్ మే 08 ( ప్రజామంటలు):** తలసేమియా వ్యాధిపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉందని పలువురు వైద్యనిపుణులు తెలిపారు. తలసేమియా సికిల్‌సెల్ సొసైటీ (టీఎస్‌సీఎస్) ఆధ్వర్యంలో గాంధీ దవఖాన పిడియాట్రిక్ సర్జరీ విభాగంలో సోమవారం ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గాంధీ పిడియాట్రిక్ సర్జరీ హెచ్ఓడీ ప్రొఫెసర్ నాగార్జున, సికిల్‌సెల్ సొసైటీ అధ్యక్ష,కార్యదర్శులు చంద్రకాంత్ అగర్వాల్, సుమన్ జైన్‌లు మాట్లాడుతు తలసేమియా వ్యాధి వంశపారంపర్యంగా తల్లితండ్రుల నుంచి పిల్లలకు సంక్రమిస్తుందని, గాంధీ పిడియాట్రిక్ సర్జరీ విభాగంలో గత మూడేళ్లలో 40 మందికి స్ప్లెనెక్టమీ ఆపరేషన్లను సక్సెస్ గా నిర్వహించినట్లు తెలిపారు. పిడియాట్రిక్ సర్జరీ డిపార్ట్ మెంట్ లో ఏర్పాటు చేసిన 'చిల్డ్రన్స్ ప్లే డెన్' చిన్నారులకు త్వరితగతిన స్వస్థత చేకూర్చేందుకు ఎంతగానో దోహదపడు తుందన్నారు. 'బీ అవేర్ షేర్ కేర్' స్లోగన్ తో ఈ సంవత్సరం పలు అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు గాంధీ హాస్పిటల్ అందిస్తున్న వైద్యసేవలను ప్రశంసించారు. గాంధీ పిడియాట్రిక్ సర్జరీ డిపార్ట్ మెంట్ హెడ్ నాగార్జున, టీఎస్‌సీఎస్ ప్రెసిడెంట్



చంద్రకాంత్ అగర్వాల్, సెక్రటరీ సుమన్ జైన్, వైద్యులు శ్రీనివాస్, కవిమోజీ ఇలక్కియా, రాజ్‌కిరణ్, ఫణీంద్ర, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన
# అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలి

**కోరుట్ల రూరల్ మే 08 ( ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గం కోరుట్ల మండలం ఐలాపూర్, ఎకీన్ పూర్, సంగెం గ్రామాలలో ఇటీవల అకాల వర్షంతో నష్టపోయిన అన్నదాతలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధములుగా ఆదుకోవాలని కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. దెబ్బతిన్న రైతులను పరామర్శించి ధైర్యం కోల్పోవద్దని మీ వెనుక టిడిపి అన్ని విధములుగా అండగా ఉంటుందని రైతు లేనిదే రాజ్యం లేదని రైతుల కన్నీళ్లు వెంటనే ప్రభుత్వం తుడిచి అన్ని విధములుగా నష్టపోయిన పంటలను ప్రభుత్వం ఖరీదు చేసి రైతులను ఆదుకోవాలి. కొనుగోలు కేంద్రంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఏవిధమైనా తరుగు లేకుండా దాన్యాన్ని కొనుగోలు చేయాలని పంట నష్టపోయిన రైతులను ఆదుకొని రైతులు పండించే పంటకు మాత్రం స్థిరమైన ధర ఉండటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రైతులను ప్రభుత్వము అన్ని విధములుగా ఆదుకొని పంటలను ఖరీదు చేయాలని కోరినారు. ఈ సమావేశంలో రైతులు నల్ల చిన్న హనుమంతు, తోట్ల భద్రయ్య వెల్మ సంజీవరెడ్డి (తండ్రి) నడిపి బాదన్న, సూరి కంటి రాజేందర్. రవిశంకర్ , సందయ్య, నర్సారెడ్డి,



అంజిరెడ్డి టిడిపి నాయకులు రాజ గణేష్, విజయ్ కుమార్, మహాదేవ్ , తెడ్డు రాజం, ఐలయ్య, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## మిల్లర్ల దోపిడీ అరికట్టాలని ఎమ్మెల్యే ను కోరిన జిల్లా పాక్స్ ఫోరం సభ్యులు

**జగిత్యాల మే 08 (ప్రజామంటలు):** జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారిని కలిసి మిల్లర్ల దోపిడీ అరికట్టాలని వినతి



పత్రాన్ని అందజేసిన జగిత్యాల జిల్లా పాక్స్ ఛైర్మెన్ ఫోరం సభ్యులు. సహకార సంఘాలలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తప్ప తాలు లేకుండా ప్యాడి క్లీనింగ్ యంత్రాలతో క్లీన్ చేసి సంబంధిత వ్యవసాయ అధికారితో పరిశీలించిన తర్వాత రైస్ మిల్లులకు ధాన్యం పంపడం జరుగుతుందని ఇట్టి ధాన్యాన్ని రైస్ మిల్లుల వారు తప్ప, తాలు, నల్ల గింజలు తదితల కారణాలతో ధాన్యాన్ని తిరస్కరణ చేస్తున్నారని ఇలాంటి కార్యక్రమాల వల్ల రైతులకు పిఎసిఎస్ ల పైన ఉన్న నమ్మకాన్ని కోల్పోతున్నామని ధాన్యం కొనుగోలులో ప్రారంభ దశలోనే ఇలా ఉంటే చివరిలో ఇంకా కష్టం తప్పదని ఇట్టి సమస్యకు పరిష్కారాన్ని చూపాలని కోరుతూ వినతిపత్రం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం అధ్యక్షులు రాజ సుమన్ రావు, కెడిసిసి జిల్లా మెంబర్ రాంచందర్ రావు, ఛైర్మెన్ లు మహిపాల్ రెడ్డి, రాజలింగం, నరసింహారెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా కేంద్రం లోని పోలీస్ గెస్ట్ హౌస్ లో హైకోర్టు జడ్జి పి. కార్తిక్ ను మర్యాద పూర్వకంగా కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. జిల్లా జడ్జి నీలిమ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రినిజ, సబ్ జడ్జి ప్రసాద్ లు తదితరులు.

## బీరయ్య దేవుణ్ణి దర్శించుకొన్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్

**జగిత్యాల మే 08 (ప్రజామంటలు):** కురుమల కుల దైవం అయిన బీరప్ప స్వామి కమరాతి దేవుళ్ళ కళ్యాణ మహోత్సవం, పట్నాలు సందర్భంగా



బీరయ్య ఆలయంలో బీరయ్య దేవుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్. అనంతరం ఎమ్మెల్యే, ఛైర్మెన్, కౌన్సిలర్ లను ఘనంగా సన్మానించిన ఆలయ కార్యవర్గ సభ్యులు.

